

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 21 డిసెంబర్ 2024 | 13 పేజీలు

## మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం కోసమే
# శుక్రవారం సభ

- ఇంటికి దీపం ఇల్లాలు
- ఆరు నెలలకోసారి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి



సూర్య, గంగాధర

2లో




## మార్చి నాటికి పట్టణ అభివృద్ధి పనులను
# ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాలలో రోడ్ల పై చెత్త లేకుండా పారిశుధ్య (మిగతా 2లో)




## కరీంనగర్ కార్పొరేషన్‌లో
# ఆరు గ్రామాల కలయిక

- కార్పొరేషన్‌లో గ్రామాల విలీనం చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ కార్పొరేషన్‌లోని నూతనంగా బొమ్మకల్, దుర్షేడ్, గోపాల్ పూర్, లక్ష్మి పూర్, మల్కాపూర్ , చింతకుంట, కొత్తపల్లి గ్రామాలను విలీనం (మిగతా 2లో)




# గురుకుల పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలి



- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్
- మున్సిపల్ అధికారులకు ఆదేశం

సూర్య మెట్‌పల్లి:-

పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ గురుకుల పాంశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)

# మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా వ్యాప్తంగా ఐదు రోజుల్లో 285 వాహనాల సీజ్
- మైనర్ డ్రైవింగ్ కేసుల్లో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

సూర్య, రాజన్న సిరిసిల్ల

2లో



## సారూ... మమ్మల్ని
# ఎప్పుడు ప్రారంభిస్తారు

సూర్య, సెంటినరీ కాలనీ

- ప్రారంభానికి నోచుకోని పబ్లిక్ టాయిలెట్స్...
- నీటి సౌకర్యం లేకపోవడంతో....

2లో







# ఆత్మహత్యలు ఆపేందుకు ప్రభుత్వం చొరవ చూపాలి

## - పవర్లూం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలో పవర్లూమ్ కార్మికుల ఆత్మహత్యలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని పవర్లూం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి కోరారు. శుక్రవారం సుభాష్ నగర్ లోని కార్మిక భవనంలో ఏఐటీయూసీ అనుబంధ పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం అజ్జ వేణు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడ్డ పవర్లూమ్ కార్మికుల ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన యజమానుల అనుకూల విధానాల ఫలితంగానే ప్రస్తుతం సిరిసిల్లలో ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఆరోపించారు. గురువారం రాత్రి కూడా దూస గణేష్ అనే పవర్లూం కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసే విధంగా ప్రయత్నాలు చేపట్టాలని పంతం రవి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా కొద్దిమంది యాజమాన్యాలకే లబ్ధి చేకూర్చడం సరైన విధానం కాదన్న ఆయన సిరిసిల్లలోని కార్మికులు ఆసాములు ఎన్నో దశాబ్దాలుగా కలగంటున్న యారన్ డిపోను ఏర్పాటు చేసి నేరుగా ఆసాములక, కార్మికులకు లబ్ధి చేకూర్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యార్న్ డిపో ద్వారా కార్మికులకు కూడా కూలి గిట్టుబాటు అవుతుందని ఆయన అన్నారు. కొద్దిమంది యాజమాన్యాల వద్ద ఉన్న మ్యాక్స్ సంఘాలు ఎవరికి వారు ఆసాములు స్వతహాగా ఉత్పత్తి చేస్తారని ఆశించి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యారన్ డిపో ఏర్పాటు చేస్తే గత ప్రభుత్వం హయాంలో అత్యధిక లాభాలు గడించిన కొందరు యజమానులు తమ వైఖరి మార్చుకోక ఆసాములను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆసాములు స్వతహాగా ఉత్పత్తులు చేస్తే ప్రభుత్వ ఆర్డర్లు అయిపోయిన తర్వాత తాము పని కల్పించమని యజమానులు ఆసాములను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆయన వెల్లడించారు. మీ పేరుపై ప్రభుత్వం నుండి ఆర్డర్లు తీసుకువచ్చి గతంలో మాదిరిగా లాభాలను మాకే ఇవ్వాలని ఒత్తిడికి గురి చేస్తూ ఆసాముల నుండి ప్రామిసరీ నోట్లు రాయించుకోవడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు. ఈ విషయాలపై చేనేత జోలి శాఖ అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాజు, సదానందం, నాగరాజు, నరసయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దాగ్ధానికి యత్నం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఈ దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధనికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను తన మంత్రి పదవి నుంచి తొలగించాలని శుక్రవారం రోజున అంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించారు. పోలీసులు జోక్యం చేసుకొని అడ్డుకున్నారు. అనంతరం అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పి మంత్రి పదవి నుంచి తొలగించాలని నిరసన చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణలు మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని ఎగతాళి చేసి అహంకారపూరితంగా మాట్లాడటానికి అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు ఖండించాలని అన్నారు. అదేవిధంగా బీజేపీకి అంబేద్కర్ పట్ల ఉన్న ప్రేమను పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా తెలియజేశారని అన్నారు. దుర్మార్గమైన, దారుణమైన అహంకార చర్యను అందరూ ఖండించాలని అన్నారు. అమిత్ షా అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగా పార్లమెంటులో కూర్చున్నారని మంత్రి పదవి అనుభవిస్తున్నారని అది మర్చిపోయి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్, మాల మహానాడు నాయకులు రాగుల రాములు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సూరం పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మందా అనిల్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ చంద్ర, ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి గుండెల్లి కళ్యాణ్, నాయకులు సాయి, భరత్, శివ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత గ్రామాలుగా నిలవాలి

## - డాక్టర్ స్నేహ

**సూర్య తంగళ్లపల్లి**



టెక్స్ టైల్ పార్కులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిక్షయ్ శిబిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి వైద్యాధికారి డాక్టర్ స్నేహ మాట్లాడుతూ టీబీ అనే వ్యాధి (గాలి తుంపర్ల ద్వారా) ఊపిరితిత్తులకు, శరీరంలోని ఇతర భాగాలకు కూడా టీబీ వ్యాధి సోకే ప్రమాదం ఉంది. టీబీ వ్యాధిని గుర్తించడం గ్రామంలోని ప్రజలందరికీ అవగాహన ఉండాలని, టీబీ వ్యాధి వచ్చి తగ్గిన వారి, టీబీ మందులు వాడుతున్న వారి కుటుంబ సభ్యులకు, షుగర్ వ్యాధిగ్రస్తులకు (దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు) టీబీ వ్యాధి పరీక్షలు (తెమ్మడ) ఎక్రే(x-ray) పరీక్షల చేయవలసిన అవసరం ఉందని, టిబిపై అపోహలు తొలగించాలని, టీబీ అవగాహన శిబిరాలు గ్రామాలలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో టీబీ వ్యాధి గుర్తించబడి, చికిత్స చేసుకొని టీబీ రహిత గ్రామాలుగా నిలవాలని తెలిపారు. ఈ రోజు టిబి స్క్రీన్‌లో భాగంగా122 గుర్తించబడి, x-rayలు 35 మందికి, సి బి నాట్ టెస్టులు 8 మందికి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిపిఎం కోఆర్డినేటర్ బిగిందర్, ఎస్ టి ఎస్ జేత్య, హెచ్ వి ప్రమీల, సూపర్వైజర్ సతీష్, ఏఎన్ఎం జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

## - సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హరిక్రిష్ణారెడ్డి

**సూర్య, ఇల్లంతకుంట**



నూతన కంట్రీబ్యూటరీ ఫెన్షన్ విధానాన్ని రద్దుపర్చి వెంటనే పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి కోరారు. శుక్రవారం మండలం వేలిజీపూర్ ఉన్నత పాఠశాల లో భోజన విరామ సమయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దుపర్చి, పాత పెన్షన్ అమలుచేసి 2 లక్షల ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యులకు 21 వేల మంది ఉద్యోగ పదోన్నతీ లు వచ్చాయని గుర్తు చేశారు. దశాబ్ద కాలంగా అపరిశృతంగా వున్న పండితులకు పదోన్నతులు, బదిలీలు జరిపిందని, ఉపాధ్యాయుల ఉద్యోగులకు పెను భూతమైన సీపీఎస్‌ను రద్దు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కాట్నపెల్లి స్వామీరెడ్డి, డి టి ఎఫ్ సంఘ నాయకులు దోమ్మాటి మధు గౌడ్, అనురాధ, రాజిరెడ్డి, తదితర ఉపాధ్యాయులు వున్నారు.

# స్టాఫ్ సెలెక్షన్‌లో ఉద్యోగం సాధించిన యువకునికి సన్మానం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం సుద్దాలకు చెందిన పల్లి వేణు గౌడ్ స్టాఫ్ సెలెక్షన్ ఫలితాల్లో (సిఐఎస్ఎఫ్) ఉద్యోగం సాధించిగా శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో వేణు గౌడ్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పల్లి అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర రమేష్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు పల్లె బుచ్చి రాములు గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పల్లి బాలయ్య గౌడ్, పల్లి ఎంకన్న గౌడ్, పల్లి రఘు గౌడ్, పల్లి రామచంద్రం గౌడ్, వంగాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చంద్రంపేట కల్వల లైఫ్ చేంజింగ్ చర్చిల్లో క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సిరిసిల్ల బెతెస్త చర్చి పాస్టర్ శ్యామ్ కాల్వల నేతృత్వంలో చంద్రంపేటలో నూతనంగా నిర్మించిన కల్వల లైఫ్ చేంజింగ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు. మరోవైపు చిన్నారులకు గిఫ్టలను అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ శ్యామ్ కల్వల మాట్లాడుతూ మానవాళి సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆక్రీస్తు అందర్నీ క్షేమంగా ఉండేలా చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. క్రీస్తు వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఆచరించి తమ జీవితంలో ఉన్నతులుగా ఎదగాలని సూచించారు.

# మాజీ ఎంపీటీసీ కుటుంబానికి నాయకుల పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామ మాజి ఎంపీటీసీ వంగ స్వప్న- రవీందర్ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం మృతుడి కుటుంబానికి న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చక్రదర్ రెడ్డి లు పరామర్శించి మృతుడు కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. వీరివెంట ముస్తాబాద్ ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్ రావు, మాజీ ఏఎంసి వైస్ చెర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతులకు వరిలో విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం

**సూర్య తంగళ్లపల్లి**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల యొక్క దత్తత గ్రామమైన రాళ్లపేటలో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు రైతులకు కూనారం సన్నాలు అనే వరి రకం విత్తనాలను పంపిణీ చేశారు. వరిలో విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. జె.రాజేందర్ రైతులకు విత్తన శుద్ధి ప్రాముఖ్యత వివరించారు. రైతులకు స్వయంగా విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో నేర్పించారు. కిలో విత్తనానికి మూడు గ్రాముల కార్బెండజిమ్ 50 శాతం మందును కలిపి 24 గంటల తరువాత నారుమడిలో చల్లుకోవాలని, దంపనారుమళ్ళకయితే లీటరు నీటికి ఒక గ్రాము కార్బండెజిమ్ 50 శాతం మందును కలిపి, ఆ ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండెకట్టి మొలకెత్తిన విత్తనాన్ని దంప నారుమడిలో చల్లుకోవాలని తెలిపారు. కిలో విత్తనాలు నానబెట్టడానికి లీటరు మందు నీరు సరిపోతుంది. కార్బండెజిమ్ 25 శాతం, మాంకోజెబ్ 50 శాతం మిశ్రమ శిలీంధ్రనాశనిని వాడితే 2 గ్రా.లు కిలో విత్తనానికి, లీటరు నీటికి చొప్పున వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు, దత్తత గ్రామ కమిటీ సభ్యులు డా. సతీష్, డా. సంపత్, రాళ్ళపేట మాజీ సర్పంచ్ పరుశ రాములు, 20 మంది రైతులు పాల్గొన్నారు.





# కేంద్ర హెూం మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**సూర్య-కోరుట్ల**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బేషరత్తుగా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ డిమాండ్ చేశారు. అమిత్ షా రాజ్యసభలో మాట్లాడిన మాటలు అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా ఉందని క్యాబినెట్ హెూదా నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ




ప్రపంచం మొత్తం డా. బాబాసాహెబ్‌ని గౌరవిస్తుంటేమన దేశంలో జన్మించిన అతనికి ఇదేనా మనం ఇచ్చే గౌరవం. అందరికీ సమన్యాయం జరిగేందుకు అహర్నిశలు శ్రమించి పోరాడి నిద్ర ఆగారాలు, మాని రేయింభవళ్ళు 2సం. 11 నెలల 18 రోజులు కష్టపడి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి ఒక బహుమతిగా అందించారనీ అన్నారు. భగవంతుని స్మరిస్తే కోటి జన్మల వరకు స్వర్గ ప్రాప్తి వస్తుందనడం అంబేద్కర్‌ను అవమానించడమే అన్నారు. బిజెపి నాయకులు దేశంలో ఏదో ఒకచోట అంబేద్కర్‌పై విషం కక్కడం చాలా దురదృష్టకరమన్నారు. ఏ ప్రాతిపాదికన అత్యున్నత పదవులు అనుభవిస్తున్నారో ఆత్మ విమర్శన చేసుకోవాలని. ఇకనైనా రాజ్యాంగానికి కట్టుబడి ఉండి వారు అన్న మాటలు ఉపసంహరించుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన ఆంక్షలతో బెషరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి తరపున, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో CPI సీనియర్ నాయకులు చేన్న విశ్వనాథం, DHPS జిల్లా అధ్యక్షులు, మోనుగూరి హనుమంత్, జిల్లా ఉపాధ్యక్షులు,రాచర్ల సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి రామిండ్ల రాంబాబు, CPI పట్టణ కార్యదర్శి అన్నం రాధ, సామాజిక ఉద్యమ కవి రాస భూమయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు S. రాజేష్, మోనుగూరి గంగా నరసయ్య, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాస భవన నిర్మాణానికి ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ చేయూత

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వాల్మీకి ఆవాసం నూతన భవన నిర్మాణానికి చేయూతనందించారు. జగిత్యాల పటణంలో సేవా భారతి ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత వసతి కల్పిస్తూ క్రమశిక్షణ తో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి జగిత్యాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ.51,000 తమ వంతు సహాయంగా అందించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యుల ఆరోగ్యం,సంక్షేమం కోసం కృషి చేయడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను




కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎంతోమంది చిన్నారులకు ఆశ్రయం కల్పిస్తూ విద్యాదానం చేస్తున్న వాల్మీకి ఆవాసానికి తమ వంతు సహాయంగా రూ.51,000లు అందించామని భవిష్యత్తులో కూడా ఆవాసానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు,భాగ్యరాజ్ ఫంక్షన్ ప్యాలెస్ అధినేత ములాసపు రాజన్న వ్యక్తిగతంగా ఆవాస భవన నిర్మాణానికి రూ.51,000 అందించారు. ఆవాస భవన నిర్మాణానికి చేయూతనందించిన ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఆవాస నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్ర నర్సయ్య, పరంధామ్, కౌన్సిలర్ కూసరి అనిల్, ఆవాస కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం,మదన్ మోహన్ రావు, సభ్యులు డాక్టర్ భీమనాత్ని శంకర్, సిరిపురం శ్రీనివాస్,అశోక్ రావు,సంపూర్ణా చారి, గుండా సురేష్, వెంకటేశ్వరరావు, చిత్తారి మధుకర్,మల్లేశం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఎల్ఐసి ఎవోఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డులో గల భారతీయ జీవిత భీమా సంస్థ కార్యాలయ ఆవ రణలో శుక్రవారం ఉదయం ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల శాఖ అధ్యక్షులు ఆమందు రాజు కుమార్ ఆధ్వర్యంలో సంఘం యొక్క జెండా ఎగుర వేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, ఇప్పటి వరకు సాధించిన విజయాలు, చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ భారతీయ జీవిత భీమా సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసి పరిష్కారాలు సాధిస్తామని తెలిపారు. ఈ మధ్య కాలంలో సంస్థ ద్వారా జరిగిన మార్పులపై పాలసీ దారులకు, ఎజెంట్లకు తగు న్యాయం జరగాలని ఇన్సూరెన్స్ రెగ్యులారిటీ డెవలాప్‌మెంట్ ఆర్గ నైజేశన్ ఆప్ ఇండియా నిబంధనల ప్రకారం పోరాటం, ఉద్యమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేగొండ లక్ష్మి కాంతం, కోశాధి కారి మహంకాళి ప్రభాకర్, చీఫ్ అడ్వైజర్ ఏనుగు గంగారెడ్డి, అడ్వయిజర్ చుక్క గంగారెడ్డి, ప్రతి నిధులు రౌతు నర్సయ్య, తాటిపెల్లి రాజిరెడ్డి, గొల్లపల్లి రాజేశం, చిలుక లక్ష్మి నారాయణ, ఏనుగు ఆనంద రెడ్డి, పుల్కం జలపతి, రాంపూర్ శ్రీనివాస్, కాసారపు లక్ష్మి నారాయణ, జల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య-కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ సమీపంలో గల రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘంలో హైదరాబాదులోని మెడివిజన్ ఐ కేర్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నం అనిల్, సీనియర్ పాత్రికేయుడు బలిజ రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు బద్ది మురళిలు ప్రారంభించారు. ఈ శిబిరంలో ఉద్యోగులతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల కు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల్లో సుమారు 75 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి హైదరాబాదుకు తమ సొంత ఖర్చులతో తీసుకెళ్లనున్నట్లు మేడివిజన్ ఐ కేర్ సెంటర్ హైదరాబాద్ నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య పరీక్షలను డాక్టర్ శర్మ డాక్టర్ బీప్ సింగ్ డాక్టర్ శ్రీనివాసులు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రుద్ర సుధాకర్, ఉయ్యాల నరసయ్య, ప్రకాష్, భూమయ్య, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎలాల దశరథ్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన ఈ ఫార్ములా అక్రమ కేసును ఖండిస్తూ కక్ష సాధింపు చర్యలను మానుకొని మీరు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వృద్ధులకు పింఛన్ 2000 నుండి 4 వేలకు పెంచాలని, గురుకుల పాఠశాలలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నేమురి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మాజీ కోఆప్షన్ ఎల్లేటి చిన్నారెడ్డి మండల యూత్ అధ్యక్షులు నేమురీ నరేష్ నాయకులు జాజల జగన్ రావు, బొమ్మెన గణేష్, అసతి చిన్నరాజము, రహీం, గజ్జ రాజేష్, పడాల రాజారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా ప్రభుత్వం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**

**సూర్య మెట్‌పల్లి**



గురుకుల విద్యార్థులకు అండగా ప్రభుత్వం ఉంటుందని. గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తామని మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపూర్ గురుకుల పాఠశాలను మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషాతో కలిసి సందర్శించారు. పాఠశాల లో సౌకర్యాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం గురుకుల పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని వసతుల కల్పనకు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవ దళ్ అద్యక్షుడు అందే మారుతి, కల్లెడ గంగాధర్, గద్దల భారత్, అమ్ముల పవన్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మంత్రి పదవి రద్దు చెయాలి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ని రాజ్యసభలో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరిచే విధంగా మాట్లాడినందుకు అంబేద్కర్ సంఘాలు అఖిలపక్షం సమక్షంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ అంబేద్కర్‌ని భారత రాజ్యాంగాన్ని భారత దేశాన్ని అవమానపరిచినట్లుగా భావిస్తున్నాం అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేసి మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు చిలువేరి నారాయణ గౌడ్, పులి వెంకటేష్ గౌడ్, కోలపురం రమేష్, మహంకాళి గంగయ్య, రాచకొండ చంద్రమోహన్, జమల్ పూరి రాజేందర్, లింగాల అజయ్, కొత్తూరి శంకర్, అక్కెనపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ మృతదేహానికి ఘన నివాళు అర్పించిన జువ్వాడి

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన వైద్యుడు రమేష్‌ఈరోజు గుండెపోటుతో మృతి చెందాగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పైడిమడుగు గ్రామంలోని, మృతుడి స్వగృహంలో మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో జువ్వాడి కృష్ణారావు, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెనుమాండ్ల సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఊషన్నపల్లి పాఠశాలలో

# ఎఫ్ఎల్ఎన్ అమలును పరిశీలించిన లక్నో బృందం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయతీ ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఉత్తరప్రదేశ్ లోని లక్నోకు చెందిన దేవి సంస్థాన్ పెడగాజి విభాగానికి చెందిన బృందం సభ్యులు సందర్శించారు. శుక్రవారం వారు ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఫౌండేషనల్ లిటరసీ న్యూమరెసి (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. యూకేజీ నుంచి 5వ తరగతి వరకు మొత్తం ఆరు తరగతుల పిల్లల్లో భాషాంశాలతో పాటు గణిత ప్రక్రియలను పరీక్షించారు. పిల్లల చేత తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలను చదివించారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలోని వివిధ అంశాలను పరీక్షించారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు తెలుగు, ఇంగ్లీష్ పాఠాలను చక్కగా చదవడంతోపాటు గణిత సమస్యలను అలవోకగా సాధించడంతో లక్నో బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. వారు పాఠశాల పిల్లల్ని, పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఉషన్నపల్లి పాఠశాల పిల్లలు తెలుగు, ఇంగ్లీష్ పాఠాలను  బాగుగా, చక్కగా చదువుతున్నారని, గణిత సమస్యలు చక్కగా చేస్తున్నారని కానీ లక్నోలో మాత్రం ఫలితాలు ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లల్ని, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ లను వారు అభినందించారు. వారి వెంట వచ్చిన పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం షైక్, డిఆర్పి సంది సంపత్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్, డీఈఓ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం విజయవంతంగా ముందుకు వెళ్తుందని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని కోరారు. ఊషన్నపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కమిట్మెంట్తో పని చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, బండారి స్రవంతిలు మహారాష్ట్ర లక్నోకు చెందిన దేవీ సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ సంస్థ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం షైక్, డిఆర్పి సంధి సంపత్ రెడ్డి, లక్నోకు చెందిన దేవీ సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సయ్యద్ మహమ్మద్ సలీం, ప్రవీణ్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, బండారి స్రవంతి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.



## దళిత స్పీకర్ పై దాడి యత్నం అమానుషం

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఈ ఫార్ములా కారు రెస్ కేసుపై అసెంబ్లీలో శుక్రవారం బిఆర్ఎస్ కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.సభలో స్పీకర్ పై కొంతమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు పెపర్ లు విసరడంతో పరిస్థితి అదుపుతప్పింది.దళిత స్పీకర్ పై దాడి కి ప్రయత్నించాడని కాంగ్రెస్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దళిత వర్గానికి చెందిన వ్యక్తిని సిఎం చేస్తానని మోసంచేసారని కానీ కాంగ్రెస్ దళితవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ను ఇస్తూ రాష్ట్ర శాసన సభకు స్పీకర్గా నియమించిందని అన్నారు.స్పీకర్ పై బిఆర్ఎస్ సభ్యులు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.పార్లమెంట్ లో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కేంద్ర హెూంమంత్రి బీజేపీ అగ్రనేత అమిత్ షా అవమానించడం తెలంగాణ అసెంబ్లీలో దళిత బిడ్డ స్పీకర్ పై దాడి ప్రయత్నం బిజెపి, బీఆర్ఎస్ కుట్రలో భాగమే.కాంగ్రెస్ పార్టీ ఉన్నంత కాలం దళిత వర్గాలను కంటికి రెప్పలా కపాడుకుంటామని ఈ సందర్భంగా స్పీకర్పై దాడి చేసిన బిఆర్ఎస్ సభ్యులపై మండిపడ్డారు.

## ఆర్జీ-2 ఏరియాలో ఉత్తమ గృహాల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి దినోత్సవాన్ని పుర స్కరించుకొని ఆర్జీ-2 ఏరి యా 8 ఇంక్లైన్ కాలనీలోని ఉత్తమ పర్యావరణ హిత గృహల పోటీలను పురస్కరించుకొని సింగరేణి ఉద్యోగులు నివసించే గృహాలను మరియు వారు పెంచుకునే మొక్కలను ఇంటి పరిసరాలు వాతావరణం, అలంకరించుకున్న విధానాన్ని ఎంపిక కమిటీ సభ్యులు పరిశీలించారు.గృహ శోభ పోటీలలో 8 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకోగా వారిలో ఎంపికైన గృహస్థులకు సింగరేణి దినోత్సవ వేడుకల్లో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య  చేతుల మీదుగా బహుమతులు అందజేయను న్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్,సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన వెల్ బేబీ షో

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సెంటినరీ కాలనీ లోని డిస్పెన్సరీ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు నిర్వహించిన వెల్ బేబీ షో పోటీలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. సింగరేణి ఉద్యోగుల కుటుంబాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబాల చిన్నారులను ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచడాన్ని ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలను గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందన్నారు. పిల్లలకు వారి చిన్నతనం నుంచే కుటుంబ బంధాలపై అవగాహన కల్పించాలని, క్రమశిక్షణతో పాటు మంచి అలవాట్లు నేర్పిస్తే భవిష్యత్తులో రాణిస్తారన్నారు. పిల్లల అల్లరిని, ఏడుపు ను తగ్గించడం కోసం తల్లిదండ్రులు సెల్ ఫోన్ ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు. పిల్లలను ప్రకృతికి దగ్గరగా పెంచేలా చూడాలని సూచించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకరరావు, కొప్పుల విజయ లక్ష్మి-వేంకటేశ్వర్లు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామ చంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఎస్వోటు జిఎం లు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డాక్టర్లు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆదినారాయణ, పద్మ, నజ్మా, డిపియం గుర్రం శ్రీహరి, తదితరులు  పాల్గొన్నారు.

## ఆర్మీ కెప్టెన్‌ను సన్మానించిన మాజీ ఎంపీపీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన పత్తి జీవన్ రెడ్డి ఇటీవల ఆర్మీ లో కెప్టెన్గా పదవీ బాధ్యతలు చేపట్టి స్వగ్రామం పెగడపల్లి కి వచ్చిన సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భద్రతలో ఆర్మీ సేవలు మరువలేనివని, పెగడపల్లి గ్రామానికి చెందిన పత్తి జీవన్ రెడ్డి ఆర్మీ కెప్టెన్ బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషదాయకమన్నారు. యువకులు జీవన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్,పత్తి శ్రీనివాస్ రెడ్డి,జంగా రమణారెడ్డి,నక్కల కొమురయ్య,పింగిలి మల్లారెడ్డి, ఓజ్జె రాజేశం, నాగుల నారాయణ,కొండ రాజ్ కుమార్,జంగా మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో జిల్లా పంచాయతీ అధికారి పర్యటన

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొలనూర్, గోపరపల్లి గ్రామలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఈనెల 25 తేదీ వరకు పూర్తి చేయాలని లబ్ధిదారుల వివరాలు పారదర్శకంగా ఉండాలని అన్నారు.అలాగే ప్రతి గ్రామపంచాయతీ నందు 100% టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షబ్బీర్ పాషా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీజ హాస్పిటల్‌లో  మహిళకు అరుదైన చికిత్స

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి లోని శ్రీజ హాస్పిటల్‌లో ఓ మహిళకు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఎమర్జెన్సీ ఫిజిషియన్ డాక్టర్ వెంకట రమణ ఆధ్వర్యంలో డాక్టర్‌ల బృందంతో శస్త్ర చికిత్స పూర్తి చేశారు. పెద్దపల్లి జిల్లా జులపల్లి మండలం కీచులాటపల్లి గ్రామానికి చెందిన వేల్పుల పోచమ్మ (65) కొన్ని ఏళ్లగా పొట్టలో గడ్డ ఉంది. నిత్యం కడుపు నొప్పితో బాధపడేది. రెండు రోజుల క్రితం శ్రీజ ఆసుపత్రిలో వైద్యులకు చూపించారు. వైద్యులు స్కాన్ చేయగా పొట్టలో కణితి ఉందని నిర్ధారించారు. దీంతో శస్త్ర చికిత్స విభాగంలో చికిత్స నిర్వహించారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బేషరతుగా  క్షమాపణ చెప్పాలి

**సూర్య మంథని**



పార్లమెంటులో భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా ప్రసంగించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంథని కాంగ్రెస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షుడు మంథని రాకేష్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు నాగెల్లి జానీ, ఎస్సీ సెల్ నాయకులు కాసిపేట బాపు, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, రోడ్డ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## రామగుండం వీటీసీ-2 నందు యోగా కార్యక్రమాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని వృత్తి శిక్షణ కేంద్రంలో యోగా శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. వృత్తి శిక్షణ కేంద్రానికి వచ్చే శిక్షణా ర్థులకు విటిసి మేనేజర్ మురళీకృష్ణ ప్రత్యేకంగా యోగాసనాలు, ధ్యానంపై  శిక్షణ ఏర్పాటు చేస్తున్నారు. ధ్యానం మరియు యోగాసనాల ద్వారా  శిక్ష ణార్థులు మానసికంగా శారీరకంగా పటిష్ట స్థితిని ఏర్పరచుకొని మనసును ఏకాగ్రత సాధించుకొని గనులలో పూర్తిస్థాయిలో పని చేయుట కొరకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నారు. దీనికిగాను యోగా గురువు బాలయ్య  ద్వారా సింగరేణి సంస్థ అర్జీ-2 వీటీసీకి నూత నంగా వచ్చే శిక్షణార్థులందరికీ యోగా కార్యక్రమాలు ఏర్పాటు చేయడమై నది. ఈ కార్యక్రమానికి  ఇన్స్ట్రక్టర్స్ మహేష్,కిషోర్,సతీష్,సీనియర్ అసిస్టెంట్ తిరుపతి సహకరిస్తూ శిక్షణార్థులు పూర్తి స్థాయిలో శిక్షణ తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

# కేంద్రంలో నిరంకుశ పాలన రాజ్యమేలుతోంది

## - డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై బిజెపి నేత అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిన్న ఇండియా కూటమి సభ్యులు చేపట్టిన నిరసనను అడ్డుకొని ప్రతిపక్ష నేత, జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీపై దాడికి పాల్పడడమే కాక ఉద్దేశపూర్వకంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసిన బిజెపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఏఐసీసీ పిలుపుమేరకు నేడు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నల్ల బెలూన్లతో భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కించపరుస్తూ అంబేద్కర్ పేరును ఉద్దేశించి వ్యంగంగా వ్యాఖ్యలు చేసిన బిజెపి నేత కేంద్ర మంత్రి అమిత్ షా ను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని, దేశాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ దేశ ప్రతిపక్ష నేత



రాహుల్ గాంధీ పార్లమెంటు ముందు ధర్నా చేసి పార్లమెంట్ లోకి వెళ్లే క్రమంలో కొంతమంది మతోన్మాద బీజేపీ ఎంపీలు ఉద్దేశపూర్వకంగా రాహుల్ గాంధీని నెట్టి వేయడంతో అదుపుతప్పి వారు కొంతమంది సభ్యులపై పడడంతో దానిని దాడి చేసినట్లుగా చిత్రీకరిస్తూ బిజెపి ప్రభుత్వం రాహుల్ వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగింది. పార్లమెంట్ వేదికగా గుండా విజయానికి పాల్పడుతున్న బిజెపి ఎంపీల వైఖరిని యావత్ భారత దేశ ప్రజలు గమనిస్తున్నారని ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన హోదాలో ఉన్నటువంటి ప్రతిపక్ష నేత పట్ల ప్రవర్తించిన తీరును కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రంలో నిరంకుశ పాలన రాజ్యమేలుతోందని రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి పార్లమెంటు సాక్షిగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై దాడికి పాల్పడడం ప్రజాస్వామ్యంపై దాడికి నిదర్శనమని నేతలు వాదించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం విలాస్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, కుర్ర పోచయ్య, అహమ్మద్ అలీ,ఎస్ ఏ మోసిన్,బొబ్బిలి విక్టర్, ఆరిఫ్ అహ్మద్, కర్ర రాజశేఖర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్,ముస్తాక్ అహ్మద్, రోల్ల సతీష్, కొండ హరీష్, నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజకుమార్, మాదాసు శ్రీనివాస్, మంద మహేష్, హాజీ, రేగొండ సందీప్, ముల్కల కవితయోన, గంగుల దిలీప్, స్వప్న శ్రీ,రూపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పర్వత మల్లేశం, సత్తినేని శ్రీకాంత్,తీట్ల ఈశ్వరి, లక్ష్మణ్ రాజు, కుంభాల రాజ్ కుమార్, ఆరిఫ్ ఖాన్, అందే శంకర్, సాయిళ్ళ రాజు, ఈక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లిరఘునాథ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల క్రమబద్ధీకరణను వెంటనే చేపట్టాలని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ వద్ద గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు శుక్రవారం రోజున రఘునాథ్ సంఘీభావం ప్రకటించి, సమ్మె దీక్ష శిబిరంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమగ్ర శిక్షా అభియాన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వర్తిస్తున్న వేలాది మంది కార్మికులు గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి



చీమకుట్టినట్లుగా లేదన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్దతిన దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలను అమలు చేయడం లేదని వాపోయారు. హెల్త్ కార్డులకు నోచుకోలేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం ఆర్థిక సాయం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు తమ సమస్యలను పరిష్కరిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయడం లేదన్నారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల అమలు కోసం కేంద్రం 60 శాతం నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తోందని, రాష్ట్రం వాటా విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తున్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుంది

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**- సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన**

**సూర్య కొత్తపల్లి**



ప్రజా అవసరాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజా పాలనలో అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.కొత్తపల్లి హావేలి మున్సిపల్ పరిధిలోని పన్నెండవ వార్డులో శుక్రవారం సుడాకు సంబంధించి ఇరవై లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఒకటవ వార్డు ఆరవ వార్డులలో హైమాస్ట్ లైట్లను ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి నిలిచిపోయిందని కొంత మంది మాట్లాడుతున్నారని ఉనికి కోసం వాళ్ళు మాట్లాడుతున్న దాన్ని మేము అభివృద్ధి సంక్షేమంతోనే జవాబు చెబుతామని అభివృద్ధి కార్యక్రమాలను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.సుడా పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇతర నిధులతో కూడా అభివృద్ధి చేస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సుడా పరిధిలో ప్రణాళికా బద్ధమైన అభివృధికి కృషి చేస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ల శ్రీనివాస్, కొరివి అరుణ్ కుమార్, బాణోతు శ్రవణ్ నాయక్, కొత్తపల్లి టౌన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, వాసాల రమేష్, రాచకొండ ప్రభాకర్, ఏర్రం కనుకా రెడ్డి, దుబ్బాస్ కుమార్,జేరిపోతుల వాసు, యాస్వాద రాజ్ కుమార్, వేముల కవిత, గున్నాల విజయ, బూస స్వాతి, హైమావతి, బూస వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘాలు ధర్నా నిరసనలు

**- అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం**

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపిన ధర్మరాజు పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ని అవమానపరుస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని,అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా సుందరగిరిలో నిరసన ధర్నా, అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం.ఇటీవల కేంద్ర హెూం శాఖామంత్రి అమిత్ షా పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానపరుస్తూ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, అమీషా వ్యాఖ్యలకు అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ధర్మసమాజ్ పార్టీ, భీమ్ ఆర్మీ, అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అవమానపరచడం దారుణం అన్నారు. అనుచిత వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకొని,బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ భారత రాజ్యాంగానికి ఎప్పటికీ వ్యతిరేకమే అని అన్నారు. రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎనుగందుల అనిల్ కుమార్, బీసీ నాయకులు గాంధీ,భీమ్ఆర్మీ జిల్లా ఇన్చార్జి గణేష్, మానకొండూరు ఇన్చార్జి జితేందర్, భీమ్ అర్మీ మండల అధ్యక్షుడు వంతడుపుల హరీష్, కార్యదర్శి మహేందర్, ధర్మ స్టూడెంట్ యూనియన్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, చంద్రశేఖర్, శ్యామ్, విజయ్, హరీష్, తిరుపతి, వరుణ్, నరేష్, శంకర్ బాబు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పారా మిలటరీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఎస్ ఎస్ సి జి డిలో అర్హత సాధించి పారా మిలటరీ లో వివిధ విభాగాలలో ఉద్యోగాలు సాధించిన 18 మంది తమ విద్యార్థులను శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి అలాగే కళాశాల డీన్ జగన్మోహన్ రెడ్డి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ కె స్వామి పాల్గొని విద్యార్థుల ఘనత గురించి ప్రస్తావించి వారిని అభినందించి భవిష్యత్తు గురించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. డిఫెన్స్ అలాగే స్పోర్ట్స్ అకాడమీ ప్రిన్సిపల్ పి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ అకాడమీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే స్పోర్ట్స్ లో ఎన్నో విజయాలు సాధించారని కొద్ది రోజుల క్రితం జరిగిన ఎస్ ఎస్ సి జి డి లో 15 మంది అబ్బాయిలకు ముగ్గురు అమ్మాయిలకు పారా మిలిటరీలో ఉద్యోగాలు వచ్చాయని భవిష్యత్తులో విద్యార్థులు డిఫెన్స్ అకాడమీలో చేరి దేశ సేవ చేయాలనీ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, పీడీ మైపాల్ రెడ్డి,ఇన్చార్జి మధుకర్ రెడ్డి, కోచ్‌లు రామకృష్ణ, సందీప్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాం నగర్ అంగన్వాడి కేంద్రంలో ఫ్రైడే సభ

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఇస్లాంపూర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ రూరల్ సిడిపిఓ శ్రీమతి, అలాగే సూపర్వైజర్ పద్మ డాక్టర్ పుల్లారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్దేశించి సిడిపిఓ మాట్లాడుతూ తల్లులు పిల్లలు తీసుకోవాల్సిన ఆహారం గురించి కిచెన్ గార్డెన్ ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగింది. నిమ్మ, మునగ, చెట్లు పెంచుకోవాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రం ఆవరణలో మునగ, నిమ్మ, కరివేపాకు మొక్కలను నాటారు డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ బాల్య వివాహము ద్వారా జరిగే టువంటి నష్టాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎం విజయ, ఆశాలు పద్మ, అంగన్వాడి టీచర్ సౌజన్య, మమత తదితరులు పాల్గొనడం జరిగింది.

# పిల్లల్లో ఉండే మానసిక సమస్యలకు అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



సినాప్స్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్, నయా దిశ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆటిజం, హైపర్ ఆక్టివిటీ, బుద్ధిమాంద్యం, ఎదు గుదల లోపాలతో ఉన్నటువంటి పిల్లలకు ప్రభుత్వమందించే సహాయాల గురించి వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ చైల్డ్‌కి అవసరమైనటువంటి ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ, బేహేవియర్ థెరపీల అవసరం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను, పిల్లల, తల్లిదండ్రుల యొక్క బాధ్యతలు, హక్కుల గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులకు, నయి దిశ నిర్వాహకులను పిల్లల తల్లితండ్రులు అభినందించారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ఇంకా చికిత్సలకు దూరంగా ఉన్నారని సెంటర్ నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. పిల్లలను తొందరగా చికిత్సకు తీసుకొని వస్తే, ఫలితాలు మెరుగుగా ఉండే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినాప్స్ సెంటర్ నిర్వాహకులు డా.రమ్య,డా.పృథ్వీ రెడ్డి,డా.పవన్ కుమార్,డా. సునీల్ కుమార్, శ్రీనివాస్,తిరుపతి,నయీదిశ నిర్వాహకులు లిఖిత పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య మెట్‌పల్లి**



హైదరాబాదులో తలపెట్టిన ఆటో యూనియన్ నిరసన కార్యక్రమానికి తరలి వెళ్తారన్న ఉద్దేశంతో పట్టణానికి చెందిన ఆటో యూనియన్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో నవ యువ తెలంగాణ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుగ్లవాత్ శివలాల్ నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ రంగు సంపత్ గౌడ్, ఉపధ్యక్షులు కుడుముల లక్ష్మణ్, పందిరి సాయిలు, ఎండి నవాబ్ తదితరులు ఉన్నారు.

# వరి సీడ్ ఉత్పత్తిదారులకూ బోనస్ చెల్లించాలి

## - కవ్వంపల్లి నేతృత్వంలో మంత్రిని కలిసిన సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు

**సూర్య తిమ్మాపూర్**

మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో సీడ్స్ మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్వీ రామకృష్ణ, సంఘ ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.వరి సీడ్ విత్తనాల ఉత్పత్తిదారులకు కూడా 500 రూపాయల బోనస్ చెల్లించాలని సీడ్స్ మెన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.సన్నరకం వరి పండిస్తున్న రైతులకు ఇస్తున్న మాదిరిగానే వరి సీడ్ ఉత్పత్తి దారులకు కూడా 500 రూపాయల బోనస్ ప్రకటించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వాల ప్రోత్సాహకాల వల్ల విత్తన కేంద్రంగా తెలంగాణ ఎదిగిందని, మొక్కజొన్న, పత్తి, వరి, జొన్నలు వంటి పంటలతో 60 నుండి 70 శాతం వరకు విత్తనాలు సరఫరా చేయడం ద్వారా తెలంగాణ ఇప్పుడు దేశవ్యాప్తంగా రైతుల అవసరాలను తీరుస్తున్నదని వారు పేర్కొన్నారు.



రాష్ట్రంలో వరి విత్తనోత్పత్తి విస్తీర్ణం రెండు లక్షల హెక్టార్లకు పైగా ఉందని, ఖరీఫ్, రబీలో 110 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి జరిగిందని వారు పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలలో విత్తనోత్పత్తి ఖర్చు తక్కువగా ఉందని, విత్తన కంపెనీలు తమ విత్తనోత్పత్తి కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విస్తరిస్తున్నాయని, ఆ రాష్ట్రాల్లో విత్తనోత్పత్తిని ప్రోత్సహించడమే ఇందుకు కారణమని వారు పేర్కొన్నారు. వరి సీడ్ విత్తనాల ఉత్పత్తిదారులకు ప్రభుత్వపరంగా చేయూతనందించాలని, సన్న రకం వరి పండిస్తున్న రైతుల మాదిరిగానే వరి సీడ్ ఉత్పత్తిదారులకు కూడా బోనస్ చెల్లించాలని వారు కోరారు.మంత్రి సానుకూల స్పందన వరి సీడ్ ఉత్పత్తిదారులకు కూడా బోనస్ కింద 500 రూపాయలు ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సూత్రప్రాయంగా హామీ ఇచ్చారు.ఈ మేరకు ఆయన సంబంధితశాఖ ఉన్నతాధికారులను పిలిపించి సన్నరకం వరి పండిస్తున్న రైతుల మాదిరిగానే వరి సీడ్ ఉత్పత్తిదారులకు బోనస్ ఇచ్చే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆదేశించారు. మంత్రిని కలిసిన బృందంలో అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వై. లక్ష్మారెడ్డి, అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కార్యదర్శి ఎస్. రమణారావు,కోశాధికారి తిరుపతిరావు, కార్యవర్గ కమిటీ సభ్యులు పి. శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి,మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అర్ధనగ్న ప్రదర్శనతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల వినూత్న నిరసన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 11వ రోజు చెవిలో పువ్వులు పెట్టుకొని, అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ ఉద్యోగులందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన మినిమం టైమ్ స్కేల్, జీవిత భీమా,



హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి కనీస వేతనాలు ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్య నిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,రవిచంద్ర,బి.శ్రీకాంత్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు ఎం.అజిత,బి రమాదేవి,ఎన్ పూర్ణిమ గౌతమి,పి.మాధవి,పి కిరణ్ జ్యోతి,ఎం స్వప్న, ఏ సునీత,పి కవిత, వై.భార్గవి,ఇ.లావణ్య,కే. సుప్రియ,కే.రజిత, జి పుష్కరాణి,కె మధులత, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## గంగుల చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అసెంబ్లీలో ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని కాంగ్రెస్ నాయకులు ఓట మెరుగని నాయకుని దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నిన్న అసెంబ్లీలో బీసీ గురుకుల విద్యార్థులపై సమస్యలపై చర్చించినప్పుడు, సమాధానాన్ని చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు దిష్టి బొమ్మ నాటకం ఆడిందని ఎద్దేవా చేసారు.మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వాళ్లను మొదటి ఎమ్మెల్యే అనక ఏమంటారో వాళ్ళకే తెలియాలన్నారు.కరీంనగర్ నియోజకవర్గంలో నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని 2020లో కార్పొరేషన్ ఎన్నికల్లోలో ఒక్క కాంగ్రెస్ కార్పొరేటర్ కూడా గెలవలేదని దమ్ముంటే కరీంనగర్‌లో గంగుల కమలాకర్‌పై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారారు. దమ్ముంటే కరీంనగర్ నగరానికి 500 కోట్లు నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి నగరం అభివృద్ధి చేయాలని సవాల్ విసిరారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వారిని విడిచిపెట్టి ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్‌తో పాటు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు దిండిగాల మహేష్ తోటరాములు, బోనాల శ్రీకాంత్ ఐలేందర్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక వావిలాలపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సదస్సుపై ర్యాలీ నిర్వహిం చడం జరిగింది. నేటి యువత ద్విచక్ర వాహనాలపై అస్తవ్యస్తంగా వెళ్తున్నారని ట్రాఫిక్ నిబంధనలను పాటించడం లేదని దానివలన జరిగే ప్రమాదాలు, నష్టాలు ఎలా ఉంటాయో వాహన దారులకు విద్యార్థులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎ.జి.ఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ తిరుమల్, డీన్ శ్రీధర్, ఏవో సందీప్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సభాపతి మీద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాడికి యత్నించడం తీవ్రంగా ఖండిస్తున్నము

**సూర్య కరీంనగర్ టౌన్**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక దళిత బిడ్డను రాష్ట్ర శాసనసభ స్పీకరుగా నియమిస్తే సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మీద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాడికి యత్నించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అని జిల్లా కాంగ్రెస్ నాయకులు రోళ్ల సతీష్ కుమార్ అన్నారు.అక్కడ ఢిల్లీలో పార్లమెంట్ సాక్షిగా దళితవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా అవమానించడం, ఇక్కడ అసెంబ్లీలో దళిత బిడ్డ స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమానించడం భారీ కుట్రలో భాగమే అని అన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. వెంకటేష్ ఆధ్వర్యంలో వెదిర గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నందు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు, విద్యార్థులు విద్యార్థి దశలో ముఖ్యంగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు, విద్యార్థి దశ నుండి జీవితంలో స్థిరపడే వరకు ఏదో ఒక చట్టానికి అనుగుణంగా నడుచుకోవాల్సి వస్తుందని, కాబట్టి విద్యార్థులు వివిధ చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ర్యాగింగ్ నిర్మూలన చట్టం, మాదకద్రవ్యాల నిర్మూలన, పోక్సో చట్టం, సైబర్ మోసాల నుండి ఏ విధంగా జాగ్రత్తపడాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్‌తో పాటు జిల్లా లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్లను నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




నగరంలోని కోరా జాన్సన్ ప్లే స్కూల్ చిన్నారులు వివిధ చెట్లు రూపాలను మాస్కులుగా ధరించి ఈ రోజుల్లో చెట్లను నరికివేయడం వల్ల వివిధ ప్రాంణులు ఇల్లను కోల్పోతున్నాయని, వర్షాబావం ఏర్పడుతుందని భూమి తాపం పెరుగుతుందని దీనిని నివారించడానికి చెట్లకు నాటి అనివార్య సంఘటనలు జరగకుండా పర్యావరందాన్ని కాపాడదాం అంటూ చిన్నారులు చెట్లు పెంపకాన్ని ప్రోత్సహంచడానికి చేసిన ప్రయత్నాన్ని పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు విద్యార్థులను ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు శుబాకాంక్షలు తెలియచేశారు.చిన్నారులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమంని విజయవంతం చేసారని పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ

**సూర్య తిమ్మాపూర్**



నుస్తులాపూర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా పిల్లలు తల్లులు తీసుకోవాల్సిన ఆహారం గురించి, జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది. ప్రీస్కూల్ సిలబస్ గురించి దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు కచ్చితంగా అంగన్వాడి సెంటర్‌కి నమోదు కావాలనే తెలపడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఐసిపిఎస్ అవుట్ రీచ్ వర్కర్ బాలల పరిరక్షణ గురించి వివరించారు.తదుపరి, 1098 సోషల్ కౌన్సిలర్ 1098కి నమోదయ్యే వివిధ కేసుల గురించి వివరించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రతి తల్లికి అవగాహనా ఉండాలని చెప్పారు. పిల్లలను కచ్చితంగా గమనించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, ఐసిపిఎస్ ఔట్రీచ్ వర్కర్ రమేష్, 1098 సోషల్ కౌన్సిలర్ సాయి, అంగన్వాడీ టీచర్ రజిత, ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు మతి బ్రమించింది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును రాజ్యసభలో అవహే ళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు మతిభ్రమించిందని సీపీఐ జిల్లా కార్య దర్శి మర్రి వెంకట స్వామి అన్నారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి బీజేపీకి చెందిన అగ్ర నాయకుడు, హెూం శాఖ మంత్రికి ఉన్న అసలు అభిప్రాయాన్ని బహిరంగంగా వెల్లడించడం ఆశ్చర్యం కలిగించిందని బీజేపి పార్టీ ఆలోచనా విధానం ప్రజా వ్యతిరేకం అయిందని,భారత రాజ్యాంగ నిర్మాతపై మీకున్న గౌరవం ఏంటో దేశం మొత్తం చూసిందని,రాజ్యాంగం ప్రకారం నడిచే పార్లమెంట్‌లోనే నిలబడి అమితి షా సిగ్గులేని మాటలు మాట్లాడినాకు బాబా సాహెబ్‌పై అపార మైన గౌరవం ఉందని నా మాటలు వక్రీకరించబడ్డాయి అని దేశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఆ వాక్యలు వెనక్కు తీసుకొని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పాదాభి వందనాలు చేసి తప్పును సరిదిద్దుకోవాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని వెంకటస్వామి హెచ్చరించారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

## - అమిత్ షా ను బర్తరఫ్ చేసేంతవరకు ఉద్యమించండి
## - ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు మానుకోండి
## - ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను నిర్మాణాత్మక సమావేశాల ద్వారా పరిష్కారం మార్గం చూపడం జరుగుతుందని, సింగరేణిలో ఏ ఒప్పందం జరగాలన్న అది కేవలం గుర్తింపు సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) తోనేనని ఆ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి జిడికె-2వ బొగ్గు గని పై జరిగిన గేట్ మీటింగ్‌లో యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం తో కలిసి మాట్లాడారు. సింగరేణి లో కార్మికుల హక్కుల సాధన, సంస్థ అభివృద్ధి కోసం ఏఐటియుసి గత ఎనిమిది దశాబ్దాలకు పైగా అనేక పోరాటాలు, ఉద్యమాలు, సమ్మెలు చేసి హక్కులు సాధించడం జరిగిందని వివరించారు. కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటియుసి యూనియన్ నాయకుల ప్రాణ త్యాగం ఉందని, సింగరేణి లో ఏడు సార్లు జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి నాలుగు సార్లు గెలిచి ఎన్నో హక్కుల సాధన కోసం అనేక అగ్రిమెంట్ లు చేసిందని గుర్తు చేశారు. సింగరేణి లో ఏడవ సారి జరిగిన



ఎన్నికల్లో గెలిచిన తమకు గుర్తింపు పత్రం ఇవ్వడానికి పది నెలల సమయం పట్టడం దురదృష్టకరమని అన్నారు. సెప్టెంబర్ 9 న యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వగానే కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించిన సమావేశాలు ఏర్పాటు చేయాలని యాజమాన్యం కు లేఖ రాయడం జరిగిందని, ఇందులో భాగంగా గత నెల 28 న డైరెక్టర్ (పా) లెవెల్ లో స్ట్రక్చర్డ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో కార్మికులకు సంబంధించిన పది ముఖ్యమైన డిమాండ్ లపై చర్చించడం జరిగిందని తెలిపారు. కొన్ని డిమాండ్లు సిఅండ్ఎండి లెవెల్ లో జరిగే సమావేశం లో మాట్లడి పరిష్కరించడం జరుగుతుందని కార్మికులు వారి కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మడ్డి ఎల్లయ్య భరోసా ఇచ్చారు. కొన్ని సంఘాలు వ్యక్తి గత విషయాలను యూనియన్ పై రుద్దుతూ విమర్శలు చేయడం సరికాదని, ట్రేడ్ యూనియన్ విధానం కార్మికుల సమస్యల పరిష్కారం పై సద్విమర్శలు, సూచనలు చేయాలని, అనవసర విమర్శలు మానుకోవాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేసేంతవరకు కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని పట్నంలోని భాస్కర్ రావు భవన్ లో యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పాల్గొని సింగరేణి లో జరుగుతున్న పరిణామాల పై మాట్లాడడం జరుగుతుందని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచ్ సహాయ కార్యదర్శి రంగు శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, పి.రవి, పెద్దెల్లి శంకర్, సానా జలపతి, జోసెఫ్, ఎల్.రమేశ్, ఎస్.కె.అజీంపాషా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షాను పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య అన్నారు. పార్లమెంట్ లో కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా సభలో భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానిస్తూ కించపరచడం జరిగిందని,పదేపదే సభలో అంబేద్కర్ అంబేద్కర్ అనే బదులు దేవుడి పేరు కోరికలైనా తీరుస్తాడు అంటూ సంబోధిస్తూ అవమానపరచడం జరిగిందన్నారు.భారతదేశంలో అందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, ప్రేమ పూర్వక వాతావరణంలో జీవించడానికి కారణమైె భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని నిరసనగా పాలకుర్తి మండలం కన్నాల అంబేద్కర్ కాలనీ బాబాసాహెబ్ విగ్రహం ముందు నిరసన తెలుపుతూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కన్నాల గ్రామ మాల సంఘం అధ్యక్షుడు బుట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు బుట్టి కృష్ణ ప్రసాద్, దేవి శ్రీనివాస్, బుట్టి మీణయ్య, ఇటుకల రమ్య, కాసర్ల ఆదిత్య, దేవి వినీత్, రాజేశ్వరి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం తండ్రి ఈనెల 13న అనారోగ్యంతో మరణించాడు. దోసల చంద్రం కుటుంబాన్ని న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు శుక్రవారం మృతుడు దోసల శ్రీరాములు (మోషే) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజు వీర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు, నర్మాల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు, మాలమానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, నాయకులు బండ రమేష్, శ్రీనివాస్, బరిగేల బాబు తదితరులు పాల్గొన్నారు.

## పైశాచిక ఆనందమే కాంగ్రెస్ లక్ష్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**




ఈ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై అక్రమంగా కేసులు బనయించడాన్ని సిరిసిల్ల జిల్లా భారత రాష్ట్ర సమితి నాయకులు ఖండించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి కాంగ్రెస్ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు ప్రవీణ్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా వాటి నుండి ప్రజల్ని మళ్ళించేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తూ కాంగ్రెస్ పార్టీ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. హైదరాబాద్ ఇమేజ్ ని ప్రపంచ నలుమూలన తీసుకెళ్లేందుకు అప్పటి మంత్రి కేటీఆర్ విశ్వ ప్రయత్నాలు చేశాడని అందులో భాగంగానే ఈ కార్ రేస్ లో 55 వేల కోట్ల రూపాయలు విదేశీ సంస్థకు లీగల్ గా ఇచ్చాడని గుర్తు చేశారు.ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ హైదరాబాద్ ఇమేజ్ ని డామేజ్ చేస్తూ కేటీఆర్ పై తప్పుడు కేసు బనాయించి జైలుకు పంపే కుట్ర చేస్తున్నాడని అన్నారు.కేటీఆర్ పై ఎన్ని కేసులు బనాయించిన న్యాయపరంగా ఎదుర్కొని గెలిచి కడిగిన ముత్యంలో బయటకు వస్తారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రణాళికలను రూపొందించాలని వారి డిమాండ్ చేశారు.కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, న్యాలకొండ రాఘవరెడ్డి,బొల్లి రామ్మోహన్,దార్ల సందీప్,దిడ్డి రాజు,అన్నారం శ్రీనివాస్, కుంభాల మల్లారెడ్డి,వీరబత్తిని కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వారసంతను ఆదివరాహ స్వామి రోడ్డుకు మార్చండి

**- ఎంపీడీవో కి వినతి పత్రం అందజేత**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండల కేంద్రం లోని శుక్రవారం జరిగే వార సంతను శ్రీ ఆదివరాహస్వామి వెళ్లే రోడ్డుకు మార్చాలని బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం స్థానిక ఎంపీడీవో జి.లలితకు వినతి పత్రం అందజేశారు.గతంలో కేవలం చిన్నగా ఉన్న సంత నేడు ప్రధాన రోడ్లపై పూర్తిగా విస్తరించిందని దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. బస్సులు మరియు ఇతర ఇతర వాహనాలు వచ్చిన సమయంలో ప్రమాదాలు జరిగే జరిగేందుకు ఆస్కారం ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్‌కు సైతం వినతిపత్రం అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యువత అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, తోట రాజ్ కుమార్, ఎలా బోయిన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాంకు స్పందన

**సూర్య మంథని**



మంథని ఆర్టీసీ డిపోలో శుక్రవారం రోజున జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంకు మంచి స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు తమ యొక్క సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. ఇందులో దాదాపు 15 మంది ప్రయాణికులు ఫోన్ ద్వారా తమ యొక్క సూచనలు, సలహాలు అందజేశారు. అందులో ఒక ప్రయాణికుడు మంథని జమ్మికుంట నైట్ అవుట్ సర్వీసు పునరుద్ధరించమని కోరగా, కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉన్నందున, బస్సులు వచ్చిన వెంటనే పై అధికారుల సూచన మేరకు పరిశీలిస్తామని డి ఎం తెలిపారు. మరొక ప్యాసింజర్ మంథని నుంచి పలిమెల సర్వీసు ఆపరేటివ్ చేయమని కోరడం జరిగింది. మరియు మహాదేవపూర్ నుండి ఇద్దరు ప్రయాణికులు కాళేశ్వరం టు వేములవాడ సర్వీసు ఆపరేట్ చేస్తే ప్రయాణికులు పెరిగే అవకాశం ఉందని సూచించడం జరిగింది. ఒక ప్రయాణికుడు పెద్దపెల్లి నుండి మంథనికి భాగ్యనగర్ ట్రైన్ లింకు ఉండేలా ఏదైనా ఒక బస్సు సర్వీస్ నడపాలని కోరారు. ఇట్టి విషయాలన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు తమ కోరికలు నెరవేర్చే విధంగా ప్రయత్నిస్తామని డిపో మేనేజర్ వి.శ్రావణ్ కుమార్ తెలిపారు.

## యేసుక్రీస్తు బోధనలు ఆచరించదగినవి

**సూర్య మంథని**



యేసుక్రీస్తు బోధనలు ఆచరించదగినవని, అందరూ ఆయనను అనుసరించి జీవించాలని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు.శుక్రవారం మంథని మునిసిపాలిటీ పరిధిలోని శ్రీ రామ్ నగర్ సీయోను ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి క్యారల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్ధన మందిరం స్థానిక పాస్టర్ అజ్మీరా దయరాజు, పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్, కామని మల్లారెడ్డి, ఉప్పలపాటి జాన్, సౌళ్ళ స్వామి, కన్నూరి రాజేశం, సుమంత్ రాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్యాష్ రివార్డు అందుకున్న కానిస్టేబుల్‌ను అభినందించిన గ్రామస్థులు

**సూర్య సారంగాపూర్**



భీర్పూర్ మండల కేంద్రంలో ఇటీవల కాసం ఈశ్వరయ్య అనే వ్యక్తి ఇంట్లో దుండగులు చొరబడి అతనిని కొట్టడంతో పాటు ఇంట్లోని బంగారం ఎత్తుకెళ్లిన ఘటనలో చాకచక్యం ప్రదర్శించి దొంగలను పట్టుకోవడంలో సహకరించిన జగిత్యాల రూరల్ సిఐ గన్ మెన్, సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లికి చెందిన భూక్య రవి నాయక్‌కు శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా క్యాష్ రివార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ ను గ్రామస్థులు అభినందించారు. విధుల్లో మరింత ప్రతిభ కనబరిచిఉన్నతాధికారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

## ఘనంగా గంగా గౌరీ శంకరుల కళ్యాణం

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గోదావరి వద్ద గంగామాత ఆలయంలో శుక్రవారం గంగా గౌరీ శంకరుల కళ్యాణాన్ని అర్చకులు ఓంకారి శర్మ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్యాణానికి గ్రామస్తులు పెద్ద



సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం చేశారు.తాసిల్దార్ ప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావులో కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణానికి వచ్చిన వీరికి ఆలయ ఈవో విక్రమ్ గౌడ్ శాలువాలతో సన్మానించారు.ఆలయ ఈవో విక్రం గౌడ్‌తో పాటు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై అక్రమ కేసులు

## - హైదరాబాద్ ఇమేజ్‌ను, దేశ ప్రతిష్టను పెంచిన ఫార్ములా ఈ-రేస్
## - మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని**




పర్యావరణ పరిరక్షణ.. పెట్టుబడుల ఆకర్షణ... ఈ రెండింటి కలయికే ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ అని రాజకీయ కక్షతో తమ ముఖ్య నేత కేటీఆర్ పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేసులు నమోదు చేయడం సరికాదని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ వారి 420 హామీలను నెరవేర్చాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రధాన చౌరస్తా సమీపంలోని టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం ఆవరణలో కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రిలే నిరహరదీక్షలు మొదలయ్యాయి. ఈ దీక్షలో పాల్గొన్న చందర్ మాట్లాడుతూ అంతర్జాతీయ నగరాల పోటీని తట్టుకుని ఫార్ములా ఈ-రేస్‌ను హైదరాబాద్ తీసుకొచ్చిన ఘనత కేటీఆర్‌కు ఎక్కడ దక్కుతుందో అనే అక్కస్సుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రాజకీయ అలజడి సృష్టిస్తుందని అన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌పై బురద చల్లడమంటే రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రగతి పట్ల ఏమాత్రం కూడా ప్రేమ లేదనేది ప్రస్ఫుటమవుతుందని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్ ఇమేజ్‌ను, దేశ ప్రతిష్టను పెంచి ప్రపంచ పటంలో నిలిపిన కేటీఆర్ పై అక్కసుతో అక్రమ కేసులు పెట్టడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చిన దిగ్గజ కంపెనీలను తిప్పి పంపడంలో కాంగ్రెస్ పార్టీ ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసి.. యువత ఉపాధి అవకాశాలను కాలరాయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నట్టు కనిపిస్తుందని అన్నారు. కక్షా రాజకీయంతో కాంగ్రెస్ ఆడుతున్న వికృత క్రీడకు తెలంగాణ ప్రజలను బలిచేయడం న్యాయమా అని చందర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసు పాలన నడుస్తుందని, ప్రశ్నిస్తే కేసులు, నిలదిస్తే అరెస్టులు చేయడం కాంగ్రెస్ పార్టీకి సొంతమని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎక్కడ అమలు చేయాల్సి వస్తుందో అనే భయంతో ప్రజలను డైవర్ట్ చేసేందుకు కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి తమాషా చూడాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేదాకా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరహరదీక్షలు సాగుతాయని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి, గోపు అయులయ్య యాదవ్, కార్పోరేటర్లు గాధం విజయ, బాదె అంజలి, జనగామ కవిత సరోజిని, నాయకులు నారాయణదాసు మారుతి, అచ్చే వేణు, బొడ్డు రవీందర్, మేతుకు దేవరాజ్, రాకం వేణు, జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్, సట్టు శ్రీనివాస్, తోకల రమేష్, నూతి తిరుపతి, సింహచలం రత్నకర్, చెలకలపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, ముద్దసాని సంధ్యా రెడ్డి, నిట్టూరి రాజు పాల్గొన్నారు.

### రానున్న ఎన్నికల్లో యువకులకు అవకాశాలు కల్పించాలి

**సూర్య, హుజురాబాద్**



రాబోయే పంచాయతీరాజ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన యువకులకే ఆకాశాలు కల్పించాలని హుజురాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యువకులకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పని చేసిన వారికే అవకాశాలు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ కోసం యువత చాలా కష్టపడి నిరంతరం శ్రమించి పనిచేశారని ఆయన గుర్తు చేశారు.

### మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో గురుకుంట్ల రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం హరిహర క్షేత్రం పోషక సమితి ట్రస్ట్ కు తెలియడంతో వారు స్పందించి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి క్వింటల్ బియ్యం, నిత్యావసర సరుకులు ట్రస్టు సభ్యులచే పంపిణీ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓలుపుల తిరుపతి రెడ్డి, చింతల లింగారెడ్డి, డాక్టర్ సమ్మయ్య, గిరవేన సమ్మయ్య, తణుకు కుమారస్వామి, అంతడుపుల సంపత్, దాసరపు గురువయ్య, దాసరపు రాజయ్య, కండె మహేందర్, కుమ్మరి రాజు, రాచపల్లి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన పిఆర్సీని వెంటనే ప్రకటించాలి

**- టాప్రా డిమాండ్**

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు నూతన పిఆర్సీని జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్నప్పటికి నేటికి వేయలేదని, వెంటనే పిఆర్సీ ప్రకటించాలని టాప్రా డిమాండ్ చేసింది. శుక్రవారం హుజురాబాద్ లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సీ నివేదికను తెప్పించుకొని ఏమాత్రం ఆలస్యం చేయకుండా నూతన పిఆర్సీని ప్రకటించి జూలై 2023 నుండి అమలుపరుస్తూ ఏరియర్స్ ఏక మొత్తంలో నగదు రూపంగా చెల్లించాలని అన్నారు. జనవరి 2023 నుండి జూలై 2024 వరకు పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లులతో పాటు అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాసు సునీల్ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు అంబేద్కర్ ను గొప్పగా పొగిడిన బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే అంబేద్కర్ ను విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. కులాలకు, మతాలకు మధ్య చిచ్చురేపే విధంగా బిజెపి నాయకత్వం మాట్లాడటం సరికాదని అన్నారు. భారతదేశానికి ఒక గొప్ప దిక్సూచిగా ఉన్న అంబేద్కర్ లాంటి గొప్ప మహానుభావుడిని గురించి వ్యంగ్యంగా మాట్లాడడం బాధాకరమని అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీని గద్దెదించే విధంగా దేశ ప్రజలు అందరూ ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గంగాడి రాజిరెడ్డి, గొట్టె రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి వోరెం అఖిల్, ఆవాల రామకృష్ణ, దాసారపు రమేష్, రాజ కొమురయ్య, మండల రాజయ్య, ఓరం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

### మానవ వికాస వేదిక జిల్లా నూతన కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**



మానవ వికాస వేదిక జిల్లా నూతన కార్యవర్గం శుక్రవారం ఏర్పడింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సాదుల రవీందర్ బాబు, అధ్యక్షులుగా భోగం రమేష్, ఉపాధ్యక్షులుగా కొంకటి స్వామి, ప్రధాన కార్యదర్శిగా కలకోటి వెంకటేష్, సహాయ కార్యదర్శిగా సొల్లు రమేష్, కోశాధికారిగా గోపగాని లింగయ్య, కార్యవర్గ సభ్యులుగా చౌడమల్ల నాగరాజు, ఎలబద్రి రాజమౌళిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటాల బుచ్చయ్య తెలిపారు.

### అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండన, దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగ హక్కుల ద్వారానే చట్ట సభల్లో అడుగుపెట్టిన సంగతి మరచి మాట్లాడడం సరికాదన్నారు. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని, మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాల మహా నాడు నాయకులు యాస రాజం, నక్క హరీష్, మాదాసు భూమయ్య, సుధాకర్, జనార్ధన్ పాల్గొన్నారు.

### ఆటో యజమానుల ముందస్తు అరెస్టు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని ఆరుగురు ఆటో యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో అసెంబ్లీకి బయలు దేరడానికి సిద్ధం అవుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు అరెస్ట్ చేసి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు.

**- రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత**

వీణవంక మండలంలోని చల్లూరు మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ఊటూరి కిరణ్ అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో, అదే విధంగా కొర్కల్ గ్రామానికి చెందిన ఈర్ల శ్రీనివాస్ తన ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు శ్రీరాముల పేట రోడ్డు వద్ద పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

### క్షయ రహిత సమాజమే లక్ష్యం

**- క్షయ నివారణ జిల్లా అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



క్షయ రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పాలితంలో శుక్రవారం క్షయ శిబిరాన్ని నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రహస్తులతో పాటు లక్షణాలున్న వారికి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డి పి.పి.ఎం కే,ప్రభాకర్ చికిత్స పర్యవేక్షకులు డి.తిరుపతి ఎం ఎల్ హెచ్ పి.రవళి, పంచాయితీ సెక్రటరీ లక్ష్మణ్ బాబు, ఏఎన్ఎం ప్రమీల, రాజేశ్వరి, ఆశ, రేణుక, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో హైదరాబాద్ లోని అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పటిష్టత, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు పలు అంశాలపై ముఖ్యమంత్రితో రాజేందర్ రావు సుదీర్ఘంగా చర్చించారు. కరీంనగర్ పర్యటనకు రావాలని ఆయన ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. రాజేందర్ రావ్ విన్నపానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. జనవరి మొదటి వారంలో కరీంనగర్‌కు తప్పకుండా వస్తానని సీఎం రేవం త్ రెడ్డి హామీ ఇచ్చారు. తన పర్యటనకు సంబంధించి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో సమన్వయం చేసుకోవాలని రాజేందర్ రావుకు సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత వేగవంతం చేయాలని రాజేందర్ రావు ముఖ్యమంత్రిని కోరారు. ఇప్పటికే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు సాగుతున్నాయని, వివిధ పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ దినపత్రికల్లో మీరు రాస్తున్న ఆర్టికల్స్ అద్భుతంగా ఉంటున్నాయని, చక్కగా రాస్తున్నారని రాజేందర్ రావును ముఖ్యమంత్రి అభినందించారు. ఆర్టికల్స్‌ను తాను క్షుణ్ణంగా చదువుతున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇదే ఒరవడిని నిరంతరం కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మరిన్ని ఆర్టికల్స్ రాయాలని ముఖ్యమంత్రి రాజేందర్ రావుకు సూచించారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అల్లీ పూర్ విద్యార్థిని

**సూర్య,రాయికల్**



రాష్ట్ర స్థాయి సి.ఎం.కప్ పోటీలకు మండలంలోని అల్లిపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని టీ.అనుష ఎంపికయింది. ఈ19వ తేదీన జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా మహిళల షాట్ పుట్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనది. అనుష ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి శేఖర్, పిడి.కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# ఆరుగురు దోపిడి దొంగల అరెస్టు

**- బీర్పూర్‌లో సంచలనం సృష్టించిన దోపిడి**

**- 5,00,000/-లక్షల విలువగల 10 తులాల బంగారం, 10,000/-ల నగదు, రెండు బొమ్మ తుపాకీలు, 6 సెల్ ఫోన్‌లు స్వాదినం**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో సంచలనం సృష్టించిన దోపిడీ సంబంధించి ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఐదు లక్షల నగలతో పాటు రెండు బొమ్మ తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మున్నీసుల శ్రీనివాస్, చిప్ప బత్తుల తులసయ్య, బక్కెనపల్లి అరుణ్, యశోద శ్రీనివాస్, సైదు సహదేవ్, రత్నం మాణిక్యం ముకునూరి కిరణ్ కుమార్ లు ఒక గ్యాంగ్ గా ఏర్పడి కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రంతో గుప్త నిదుల కోసం వెతుకుతూ ఉండేవారు ఎక్కడ కూడా గుప్త నిధులు దొరకకపోవడంతో వారందరూ కలిసి బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామనుకుని తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హొటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న ఒక వ్యాపారి కాసం ఈశ్వరయ్య ఇంట్లో అతని బార్య మాత్రమే ఉంటారనీ వారు ముసలి వాళ్ళని, వాళ్ళ



ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే డబ్బు, బంగారు ఆభరణాలు దొరుకుతాయని పథకం పన్నారు. డిసెంబర్ 13 రాత్రి అందరూ కలిసి తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హొటల్లో కలుసుకొని. మంకీ క్యాప్ లు దరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు బైక్ ల మీద బీర్పూర్ కి వెళ్ళి అర్ధరాత్రి 2.30 గం. లకు కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర జాక్కొని ఉన్నారు. ఉదయం 5.00 గం.లకు ఈశ్వరయ్య బాత్రూమ్‌కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అధిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించి, ఇంట్లోకి ఈడుచుకెళ్లి ఈశ్వరయ్య, అతని బార్యను కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి వారిని కట్టేశారు. వారి వొంటి మీద ఉన్న బంగారు ఆబరణాలు, ఇంట్లో ఉన్న డబ్బులు దోపిడి చేసుకొని అక్కడి నుండి ఫారెస్ట్ మార్గం ద్వారా పారిపోయి తుమ్మెనలకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ సహదేవ్, రత్నం మాణిక్యంలు వారిని కలుసుకుని అందరూ పరారయ్యారు. దర్యాప్తులో బాగంగా జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశానుసారం జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యం లో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. పోలీసు విచారణలో కొందరు నిండుతులు దర్మపురి మండలం లోని తుమ్మెనల గుట్ట దగ్గర ఉన్నారని పక్కా సమాచారం మేరకు డిసెంబర్ 20వ తేదీన ఉదయం 11.00 గం.లకు సహదేవ్ హొటల్ దగ్గర ఆరుగురు నింధితులను అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. కేసుని ఛేదించి నేరస్తులను పట్టుకుకోవడంలో పాల్గొన్న CI వై. కృష్ణారెడ్డి, SI లు కుమారస్వామి, సదాకర్, శ్రీదర్ రెడ్డి, దత్తాద్రి, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్స్ గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, ముత్తయ్య, సుమన్, రవి, రమేశ్ నాయక్, లింగారెడ్డి, శివ, పరమేష్, జలంధర్, టెక్నికల్ టీమ్ మహేశ్, మల్లేశ్‌లను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అభినంధించి నగదు ప్రోత్సాహకంను అధించినారు.





# ఘనంగా సంత్ గడ్గే బాబా 68 వ వర్ధంతి వర్ధంతి వేడుకలు

**- త్వరలో కరీంనగర్‌లో సంత్ గడ్గే బాబా విగ్రహం ఆవిష్కరణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సంత్ గడ్గే బాబా మహరాజ్ 68 వ వర్ధంతి పురస్కరించుకొని రజక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ నగరంలోని స్థానిక కరీంనగర్ బోయవాడ ఎల్ఐసి ఆఫీస్ చౌరస్తా వద్ద గడ్గే బాబా చిత్రపటానికి పూలదండ వేసి వారి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మన రజక సంఘం జాతీయ కోఆర్డినేటర్ కొల్లూరు మల్లేశ్ కుమార్ మాట్లాడుతూ సంత్ గడ్గే బాబా గొప్ప సంఘ సంస్కర్త, అని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సహచరులు,సమాజంలోని మూడ ఆచారాలను రూపుమపుటకు, పేదలకు విద్య అందించుటకు అనేక విద్యాలయాలు వసతి గృహాలు వారు నెలకొల్పడం జరిగిందని అన్నారు. శుచి శుభ్రత కోసం స్వయంగా వీధులు ఊడ్చి, తన కీర్తనలతో జాతిని జాగృతం చేసి చైతన్యం కలిగించిన మహానుభావులు వారి



వర్ధంతి ప్రతి ఒక్కరూ జరుపాలని,వారు రజక దోబీ కులస్థులు ఐనా కానీ సమ సమాజ నిర్మాణానికి వెలుగు చూపిన గాడ్గె మహారాజ్ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భీంరావు అంబేద్కర్ కి అంత్ర్యంత సన్నిహితులు అని అన్నారు. గడ్గె బాబా పండరి పూర్ ఇతర ప్రదేశాల్లో వారి ట్రస్ట్ ద్వారా నిర్మించిన భవనాలు చివరి దశలో అంబేద్కర్ ద్వారా నడిచే ట్రస్ట్ కు వారి చేతి ముద్రతో ఇచ్చి గొప్పగా కార్యక్రమాలు చేపట్టారు అని బాబా మహరాజ్ చేసే సమాజ పరిణామ క్రమంను ఆకలిపు చేసుకున్న మహాత్మ గాంధీ ముగ్ధులు అయి వారిని చాల ప్రశంసించారు. సంత్ గడ్గె బాబా పేరుతో యునివర్సిటీ అమరావతి జిల్లాలో మహారాష్ట్రలో గొప్పగా ఉన్నది అని అన్నారు. భారత దేశంలో,విదేశాల్లో బాబా వర్ధంతి కి నివాళులు, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. కరీంనగర్ పట్టణంలో త్వరలోనే సంత్ గడ్గె బాబా మగరాజ్ విగ్రహం నెలకొల్పి ఘనంగా జయంతి వేడుకలు జరుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మైకేల్ శ్రీనివాస్,దుద్దెల శ్రీధర్, కొత్తకొండ శ్రీనివాస్,డి ప్రశాంత్, బిజిగిరి నవీన్ కుమార్,నారాయణ,కొమరయ్య,లక్మన్,రమేష్,రవి, బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తోర్తి శ్రీనివాస్, బాలయ్య, లింగమూర్తి కనకయ్య మల్లయ్య,జక్కన్ సంపత్, కొత్తకొండ రవి, కాళిదాసు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా అనర్హుడు

**సూర్య జగిత్యాల**



రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా అనర్హుడు అతన్ని వెంటనే సస్పెండ్ చెయ్యాలని భారత్ సురక్ష సమితి నాయకులు జగిత్యాలలో శుక్రవారం నల్ల బ్యాడ్జీ లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ఎంపీలు ప్రతాప్ సింగ్ సారంగి, ముఖేశ్ రాజ్ పుత్‌నీ గాయపరిచిన కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీనీ సస్పెండ్ చెయ్యాలని డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయన, ఆక్కినపెల్లి కాశీ నాదం, నరెందుల శ్రీనివాస్, గదసు భుమన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తకొండ బాలన్న, బొగ దేవాన్న, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి గ్రామానికి చెందిన లైసెట్టి రాజన్న జమున ల కూతురు శ్రీజ వివాహం సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్,అంకం చంద్రశేఖర్,శనిగరపు మహేష్,గాజెంగి భీమెందర్, మ్యాకల విజయ్,దులూరి దేవదాస్‌లు పన్నెండు వెయిల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. గతంలో సైతంసామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆర్థిక సాయం అందజేసినట్లు ఎండబెట్ల ప్రసాద్ పేర్కొన్నారు. నిరుపేద యువతి పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన వీరిని మాజీ సర్పంచ్ భోగగంగాధర్, పద్మశాలి సంఘా సభ్యులు జంజూరు సురేష్, జుంజురు రాజన్న, సందుపట్ల చంద్రమౌళి అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో జన్మదినం జరుపుకున్న విద్యార్థిని

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలో, నాలుగో తరగతి చదువుతున్న అక్షర అనే విద్యార్థిని తన జన్మదినాన్ని పురస్కరించుకుని నూతన ఉరవడితో పాఠశాలలనే ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసిన అనంతరం ఉపాధ్యాయులు అభినందించారు. తోటి విద్యార్థులకు, స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా తోటి విద్యార్థులందరికీ పెన్సిళ్లు, పెన్నులు, కాపీలను తోటి విద్యార్థులకు వితరణ చేసి ఉదారతను చాటుకుందని తాజా మాజీ సర్పంచ్, వనతడుపుల అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు నరసయ్య, మల్లయ్య శివ గంగారం యూత్ పిల్లలు, జంగా విష్ణు, ఎర్ర అనిల్, వినయ్, రవి, మహా తేజ, మోహన్, పాల్గొన్నారు. అక్షర మాట్లాడుతూ ఉదయం లేవగానే ఒక పనసమొక్కను నాటానని తెలిపారు. కార్యక్రమం అనంతరం అందరికీ పండ్లు పలాలను పంపిణీ చేశారు. మా తాతయ్య నడిపి గంగారం,నాన్నమ్మ, నరసవ్వల పేరు మీద ఈ యొక్క బహుమతులు అందజేసినట్లు, విద్యార్థిని తండ్రి మనోజ్ కృష్ణ తెలిపారు.

# కేటీఆర్ పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలి

**- మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు**

**సూర్య మెట్‌పల్లి**



బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కేటీఆర్ పై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్, బోయినపల్లి చంద్రశేఖర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రశ్నిస్తున్నందుకు కేటీఆర్ పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా కేసు నమోదు చేయించిందని. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని కేటీఆర్ పై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారు సాయి రెడ్డి, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, శ్యాం ప్రసాద్, బండ రాజేందర్, భీమనాతి సత్యనారాయణ, మెండే రమేష్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**సూర్య మెట్‌పల్లి**



పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను శుభసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఇందిరానగర్ మాల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘ కార్యాలయం ముందు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అమిత్ షాను పదవి నుండి భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు పొట్ట రాజేశ్వర్, సోమిడి రాజయ్య, గొరుమంతుల మారుతి, పర్స శ్రీనివాస్, జంగం విజయ్, సురేందర్, ఇంద్రసేన అధ్యక్షుడు సోమిడి రఘు, గోపు సుధీర్, దిలీప్, దిబ్బ హనుమండ్లు, బత్తుల లక్ష్మణ్, కుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# పెంపుడు శునకానికి ఘనంగా బారసాల

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన అయ్యోరి సుధాకర్ రేవతి దంపతుల సీజ్ జాతికి చెందిన పెంపుడు శునకం 5 శునక పిల్లలకు జన్మనించింది. ఈ సందర్భంగా ఆ దంపతులు శుక్రవారం శునకాలను ఉయ్యాలలో పడుకో బెట్టి పాటలు పాడుకుంటూ ఘనంగా భారసాలను నిర్వహించి వచ్చిన అథితులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యోరి రాజ్ భగత్, రేవతి, హరిప్రియ, అనూష, గుండేటి బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల ద్వారా మహిళలకు, పిల్లలకు పౌష్టికాహారం

**- సి డి పి ఓ మమత**

**సూర్య,రాయికల్**



అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళలకు పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయబడుతుందని జగిత్యాల సిడిపిఓ మమత తెలిపారు.రాయికల్ మండల్ లోని వడ్డలింగాపూర్ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,ఏడు నెలలు నిండిన పాపకి అన్నప్రాసన,అంగన్వాడి కేంద్రంలో రెండు సంవత్సరాల ఐదు నెలల పిల్లలకి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ మమత మాట్లాడుతూ గర్భిణీ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు,కిషోర బాలికలు, వయోవృద్ధులు,దివ్యాంగులు వారికి అంగన్వాడిలు అందించే సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె అన్నారు.కాలానికి అనుగుణంగా దొరికే పండ్లు తీసుకుంటూ, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని,సీజనల్ వారీగా వచ్చే మలేరియా,డెంగ్యూ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ శుభ్రతలు పాటించాలని ఆమె సూచించారు.ప్రతి ఒక్కరూ ఆకుకూరలు ఆకు పచ్చ రంగులో కల కాయగూరలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని, అయోడిన్ ఉప్పుని వాడాలని,బెల్లంతో ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని, ప్రతి ఒక్క గర్భిణీ నాలుగు సార్లు హాస్పటల్ చెకప్ లు చేయించుకోవాలని,రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన ప్రతి పిల్లలని అంగన్వాడి కేంద్రంలోనే చేర్పించాలని, ప్రైవేట్ స్కూలుకు ధీటుగా అంగన్వాడీలోనే పిల్లలకి విద్యాబోధన అందిస్తున్నామని,వారికి ఆటపాటలతో పిల్లల మెదడుకు భారం లేకుండా సులువుగా విద్యను అభ్యసించడం,ప్రతి పిల్లలు అభివృద్ధికై అంగన్వాడీ తోడ్పడుతుందని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు కావాలని, ప్రభుత్వం అందించే ప్రతి ఒక సేవను అందుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కస్తూరి డాక్టర్ సతీష్ కుమార్, స్కూల్ హెడ్మాస్టర్ భాగ్యశ్రీ, గురుకులం పాఠశాల ఉపాధ్యాయులు కవిత, అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి,అంగన్వాడీ టీచర్ గంగాజల, గర్భిణీలు, బాలింతలు,ప్రీస్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య,మేళతాళాల నడుము,భక్తుల గోవింద నామస్మరణ మధ్య స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ నారాయణ, ఉపాధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి,జనరల్ సెక్రెటరీ మచ్చ గంగాధర్,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,రెండో వార్డ్ కౌన్సిలర్ కన్నాక మహేందర్,ప్రగతి విద్యాలయం ప్రిన్సిపాల్ బాలే శేఖర్, పురోహితులు శ్రీకాంత్, వేణుగోపాలస్వామి, వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యాదవుల సంఘటితమే లక్ష్యం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా యాదవులందరిని సంఘటితం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళతామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా ముఖ్య సలహాదారుడు కొలుముల రమణ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిర్రం ప్రకాష్ యాదవ్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం సంఘంపల్లి హబ్సిపూర్ రెండు గ్రామాలలో యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాలలో యాదవుల సమస్యలు, యాదవుల ఐక్యత, జిల్లా వ్యాప్తంగా యాదవ సంఘ బలోపేతం, సభ్యత్వ నమోదు తదితర విషయాలు చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం సంఘంపల్లిలో సంఘ సభ్యులు మొత్తం 33 మంది యాదవులు హబ్సిపూర్‌లో సంఘ సభ్యులు మొత్తం 12 మంది యాదవులు సభ్యత్వం తీసుకోగా మొత్తం 45 మంది యాదవులకు సభ్యత్వ రసీదులను జిల్లా కమిటీ సభ్యులు మండల ఇంచార్జి లతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల మండల ఇంచార్జి భైర మహేష్ యాదవ్, కడ మహేష్ యాదవ్, బొడ్డు మహేష్ యాదవ్ సంఘ పెద్ద మనుషులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

**- జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**



గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను మున్సిపల్ చైర్ పర్సన్ అందజేశారు.మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు తమకు ఇష్టమైన క్రీడలో రాణించాలని గెలుపుతో పొంగిపోవద్దని ఓటమితో కుంగిపోవద్దని గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెక్పెల్లి సుధాకర్, పీటీలు, విష్ణు ప్రసాద్, అజయ్, కృష్ణ ప్రసాద్, కోటేష్,వేణు, శశి,విజ్ఞాన్, పిల్లలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రమాదాలపై లోతుగా విచారణ జరపాలి

**- మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**- సంబంధిత అధికారులకు ఆదేశం**

**సూర్య మెట్‌పల్లి**



గురుకుల పాఠశాలలో విద్యార్థులకు జరుగుతున్న ప్రమాదాలపై లోతుగా విచారణ జరపాలని, విచారణను వేగవంతం చేసి నిజాలను విద్యార్థుల తల్లిదండ్రుల ముందు ఉంచాలని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవా రం ఆయన పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో తరగతి గదులను, కిచెన్, డైనింగ్ హాల్, పాఠశాల పరిసరాలను పరిశీలించి.ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు తెలుసుకు న్నారు. గురుకుల పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకొని జాగ్రత్తలు పాటించాలని. విద్యార్థులు విష సర్పాలు, ఏదైనా కీటకాలు కనిపిస్తే ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బందిని నియమించాలని, ఇప్పటివరకు జరి గిన సంఘటనలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి, ప్రమాదాలకు గల కారణాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వెల్లడించాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు.

## అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం

**సూర్య ఇబ్రహీం పట్నం**



పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌పై బిజెపి నేత అమిత్షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోవాలని శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ప్రసాద్‌కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇవ్వాలి కృష్ణారావు ఆధ్వర్యంలో వినతృత్రాన్ని అందజేశారు.ఇండియా కూటమి సభ్యులు చేపట్టిన నిరసనను అడ్డుకొని ప్రతిపక్ష నేత జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీపై దాడికి పాల్పడి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బిజెపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడా శ్రీకాంత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షుడు దూది అండ్ గంగాధర్, నాయకుడు భాస్కర్ రెడ్డి, ముక్కెర వేణు గోపాల్, గంగాధర్ రామరాజు, ఇట్టేడి శ్రీనివాస్, గుమ్మల బండి రాజేష్, సాగర్, మహిపాల్ అన్నారు.

## అమిత్ షా ను పదవి నుండి బర్తరఫ్ చేయాలి

**- కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

**సూర్య మెట్‌పల్లి**



కేంద్ర మంత్రి అమిత్ షాను పదవి నుండి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు, రాహుల్ గాంధీ పై కేసు నమోదుకు నిరసనగా ఏఐసిసి పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. అనంతరం అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, టిపిసిసి స్టేట్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ ఎండి.అవెజ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల విభాగ అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి నర్సాగౌడ్, కాజా అజీముద్దీన్, ఉల్లెందుల రమేష్, బుర్ర మహేందర్, జాకీర్, ఎల్లేష్ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో యువజన కాంగ్రెస్ నాయకుల నిరసన

**సూర్య,రాయికల్**



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జితో నిరసన తెలిపారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య రాకేష్ నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ షాకీర్, గంగాధర్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాపురపు రాజు, జనరల్ సెక్రెటరీ జలపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జక్కుల సాగర్, సంతోష్, మసూద్, ప్రధాన కార్యదర్శి, మహిళా ఉపాధ్యక్షులు ప్రవళిక, సీనియర్ నాయకులు బాపూరపు నర్సయ్య, కొయ్యడి మైపాల్ రెడ్డి, ఎద్దండి దివాకర్ రెడ్డి, తలారి రాజేష్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, రాము,నాయకులు శివ, రాజేందర్ రెడ్డి, అతినేని గంగారెడ్డి, శంకర్, మహేష్, అంజన్న, అశోక్, ప్రసాద్, కిరణ్, సిర్ప సంతోష్, రాంకీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల నూతన కమిటీ ఎన్నిక

**సూర్య ఎండపల్లి**



మండలంలో శుక్రవారం రోజున ఉపాధి హామి క్షేత్ర సహాయకుల నూతన సంఘం, జగిత్యాల జిల్లా కోశాధికారి కాసం సంతోష్ జిల్లా కమిటీ సభ్యులు వడకాపురం అశోక్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా గజ్జెల రాజేశం, గొడిసెల పేట, ప్రధాన కార్యదర్శిగా దమ్మల సురేష్ మారేడుపల్లి, కోశాధికారిగా ఆషాడపు సరిత, సూరారం ఉపాధ్యక్షులుగా జుంజుపల్లి సురేష్ చెర్లపల్లి, సలహాదారుగా బొంగాని శ్రీనివాస్,రాజారాంపల్లి,కి చెందిన వారు ఏక ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది, సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## అలరించిన దీపాలంకరణ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం డా.ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియం నందు మహిళలకు దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరిగింది. దీపాలంకరణ పోటీలను కూడా నిర్వహించడం జరిగింది. ఈ పోటిలలో 8 ఇంక్లైన్ కాలనీ మరియు పోతన కాలనీ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటిలలో గెలుపొందిన వారికి 23 వ తేదిన సింగరేణి దినోత్సవం రోజున ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు అందించడం జరుగుతుంది.

# తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రాకేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బత్తుల రాకేష్ నియామక మయ్యారు. తిమ్మాపూర్ మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల నిర్వహకులు ముసుకు లక్ష్మారెడ్డి, సిరిసిల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ తాపాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. గౌరవ అధ్యక్షులుగా ముసుకు లక్ష్మారెడ్డి(మహా న్యూస్), గౌరవ సలహాదారులుగా వేల్పుల రాజు (నమస్తే తెలంగాణ)అధ్యక్షునిగా బత్తుల రాకేష్(సాక్షి), ఉపాధ్యక్షులుగా నాగెల్లి ఆంజనేయులు(హెచ్ఎం టీవీ), ఎండి రహీము ద్దీన్(బిగ్ టీవీ), ప్రధాన కార్యదర్శిగా బొట్టు శ్రీనివాస్(టీవీ 5), కోశాధికారిగా బెజ్జంకి ఆంజనేయులు(నవ తెలంగాణ), సంయుక్త కార్యదర్శులుగా కొంపెల్లి సతీష్(ఎన్ టీవీ), బొమ్మాడి శ్రీధర్ రెడ్డి(నమస్తే తెలంగాణ రూరల్), ప్రచార కార్యదర్శిగా జాప నాగరాజు(చురకలు), కార్యవర్గ సభ్యులుగా బొమ్మిడి విజయ కుమార్(మన తెలంగాణ), గోనె విష్ణు వర్ధన్(ఆంధ్ర ప్రభ), కొమ్మెర రాజి రెడ్డి(99టీవీ) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు ముసుకు లక్ష్మారెడ్డి, సిరిసిల్ల అనిల్ కుమార్ (ప్రైమ్ 9 టీవీ) ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ మండలానికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల కు ఇండ్ల స్థలాలు, సంక్షేమంతో పాటు సమస్యల పరిష్కారా నికి ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు స్థానిక ప్రజాప్రతిని ధులు, నాయకులు, జిల్లా యూనియన్ నాయకుల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.

## ఆకట్టుకున్న దీపాలంకరణ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మహిళలకు స్థానిక కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన దీపా లంకరణ పోటీలను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు, కొప్పుల విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రారంభించా రు. ఇట్టి దీపాలంకరణ పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విభిన్న రకాలుగా రంగవల్లులు వేసి దీపాలతో అందంగా అలంకరించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా కళాకారులచే చక్కని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడ మైనదని, మహిళలు కుటుంబ సమేతంగా పాల్గొని వేడుకలను విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి, డీపీఎం వి.సునీల్ ప్రసాద్, హరిణి, సుజాత, సేవా కార్యదర్శి, కె.మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సేవా కోఆర్డినేటర్ కె.సుధాకర్, సేవా సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది

**- జిల్లా విద్యాధికారి రాము**

**సూర్య, రాయికల్**



ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్య అందుతుందని, పాఠశాలల్లో నైపు ణ్యం ఉన్న ఉపాధ్యాయులకు కొదవలేదని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. మండలంలోని తాట్లవాయి గ్రామంలో స్కూల్ కాంప్లెక్స్ నిర్వ హించారు. ఇట్టి సమావేశంను డీఈవో సందర్శించి ఉపాధ్యా యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ తగినంత స్వేచ్ఛనిస్తున్నా మని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిచడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించడం కొరకు ఉపా ధ్యాయులుగా ఇన్నోవేటివ్ ఆలోచనలతో ముందుకు సాగాలని అన్నారు. చదువుతోపాటు పిల్లలకు ఆటలు, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలు లాంటివి నిర్వహించాలని,తద్వారా విద్యార్థులను పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చునట్లు చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మచ్చ శంకర్, కదార్ల రాజేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, శ్రీధర్, నరేష్, జగన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా తూకం అధికారుల విచారణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి ఐకెపి సెంటర్లో కొలతల్లో అవకతవకలు జరిగిందని రైతులు కలెక్టర్కు మెమోరం డం ఇవ్వడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు తూకం కొలతలు అధికారి విశ్వేశ్వర్ సెంటర్ను సందర్శించ డం జరిగింది. దీనిపై ఆయన మాట్లాడుతూ 20 కిలోల తూకంపై 19300 రావడం జరిగిందని పూర్తిగా 30 లారీలు లోడ్ మిల్లులకు వెళ్లడం జరిగింద ని అందులో దాదాపు 8,000 క్వింటాళ్ల మాత్రమే అవకతవకలు జరిగినట్లు ఆయన తెలిపారు. అయితే గతంలో తూనికల అధికారులు దాని పై తూకం కరెక్టే ఉందని ముద్ర వేయడం జరిగిందని అయినప్పటికీ పొరపాటు ఎక్కడ జరిగిందో దీనిపై విచారణ జరుపుతామని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట డిసిఒ శ్రీమాల, డిఆర్డిఓ రవీందర్ రాథోడ్, అధికారి శరత్, తిమ్మ రాజులు పాల్గొన్నారు.

## సమస్యల సాధన గణిత అధ్యయనంతోనే సాధ్యం

**సూర్య,రాయికల్**



మన చుట్టూ ఉన్న సమా జాన్ని ప్రపం చాన్ని అర్థం చేసుకోవడానికి ఉపకరించే కీలకమైన అంశం గణితం అని,దైనందిన జీవితంలో పలు సమస్యలను సాధించే మార్గం గణితం చూపుతుందని పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 22 భారతీయ గణితశాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో గణితశాస్త్ర అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. గణితం సులభతరం చేసే వివిధ అంశాలను చార్టులను పరికరాలను విద్యార్థులు ప్రదర్శించారు పిల్లలు ఉత్సాహంగా గణితం కృత్యాలు చేయాలని ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, జొంగోని రాజేశం, అయిత పద్మ, కె.ప్రశాంత్, అర్షియా ఫర్వీన్, లక్కాడి రాజారెడ్డి, పుర్రె శ్రీనివాస్, రవీందర్ తదితరులు కోరారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**సూర్య మల్యాల**



మల్యాల మండలం మ్యాడపల్లి గ్రామానికి చెందినఇటీవల సిరవేణి హనుమంతు అనారోగ్యంతో మర ణించగా శుక్రవారం బిజెపి సీని యర్ నాయకులు కొక్కెర మల్లేష్ యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సాను భూతి వ్యక్తం చేశారు అనంతరం వారికి నిత్యావసర సరుకుల తోపాటు 2000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, మారుతి, కరుణాకర్, నవీన్, వేణు, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల వల్ల పిల్లల్లో పోటీతత్వం పెరుగుతుంది.

**- మండల విద్యాధికారి శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**

క్విజ్ పోటీల వల్ల పిల్లల్లో పోటీతత్వం పెరిగి, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉందని ఎంఈవో లోకిని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చింత కుంట పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల మండల కాంప్లెక్స్ పరిధిలోని 13 ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బాల మేధ క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల వల్ల పిల్లలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండి క్విజ్, క్రీడలపై ఆసక్తి కనబరుస్తారని, తద్వారా ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ బాల మేధ క్విజ్ పోటీలో మొదటి బహుమతి ఎం పి పి ఎస్ ఊటు పల్లి పాఠశాల, ద్వితీయ బహుమతి ఎం పి యు పి ఎస్ దుంపెంట పాఠశాల, తృతీయ బహుమతి ఎం పి యు పి ఎస్ పోశాని పేట పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులను అందించి వారిని అభినందించారు. ఆనంతరం ఇటీవల చింత కుంట పాఠశాల నుండి బదిలి పై వెళ్లిన ఉపాధ్యాయులు భవాని, శ్వేత లను ఘనంగా సన్మానించారు. ఈ బాల మేధ క్విజ్ కార్యక్రమానికి అబ్జర్వర్ గా పరందాం, క్విజ్ మాస్టర్స్ గా రమేశ్, మహేందర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న చింత కుంట గ్రామ నోడల్ అధికారి మార్గం రాజేంద్ర ప్రసాద్, ప్రత్యేక అధికారి రాజశేఖర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అర్జున్, సుధాకర్, జగన్, శ్రీనివాస్, రవి, బాల కిషన్, నజీర్, రాజేందర్, కృష్ణారావు, వాసుదేవ్, వేణు గోపాల్, నాగరాజు, చంద్రమౌళి, మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్‌కు ఆశిష్ ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వం చలో జరిగిన సీఎం కప్-2024 లో చిందం ఆశిష్ మూడవ స్థాన ంలో నిలిచారు. దీంతో చిందం ఆశిష్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మిం టన్‌కు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆశిష్ కొత్తగూడెంలోని శ్రీవిద్య విద్యాల యంలో చదువుకుంటున్నారు. చిందం ఆశిష్ తండ్రి చిందం శ్రీనివాస్ గతంలో ఆర్జీ-3 డివిజన్ లో అడిషనల్ మేనేజర్‌గా పనిచేసారు. ప్రస్తుతం కొత్తగూడెంలో ప్రాజెక్ట్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్‌కు ఎంపికైన ఆశిష్‌ను పలువురు అధికారులు అభినందించారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెంది న సుంకరి రమేష్ (45) అనే వ్యక్తి శుక్రవారం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామ స్తులు తెలిపారు. వారి కథనం ప్రకారం రమేష్ అనా రోగ్యంతో బాధపడేవాడని కుటుంబ కలహాల మూల ంగా మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలి పారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా కీసరి శ్రీనివాస్

**- నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు మ్యాక పర్శరాములు**

**సూర్య కోనరావుపేట**



జాతీయ బిసి సంక్షేమ సంఘం కోనరావుపేట మం డల అధ్యక్షులుగా నాగారం గ్రామానికి చెందిన కీసరి శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు మ్యాక పర్శ రాములు నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కీసరి శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తనను మండల అధ్య క్షుడుగా నియమించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులకు, జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిసిల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంఘం విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా జాగిరి కిరణ్ గౌడ్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన జాగిరి కిరణ్ గౌడ్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ బిసి సంఘం విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడిగా శుక్రవారం నియమించినట్లు జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాం తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిసి సంఘ జిల్లా అధ్యక్షుడు పరశురాంకు, విద్యార్థి జిల్లా అధ్యక్షుడు కాసర్ల అరుణ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిసిల సంక్షేమానికి, సంఘ బలో పేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచుల్లో ఓసీపీ-2 ప్రాజెక్ట్

**- కూలుతున్న బెంచ్‌లు.. భయాందోళనలో ఉద్యోగులు**

**- చోద్యం చూస్తున్న అధికారులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ప్రమాదపు అంచుల్లో మెలుగుతుంది. మంథని-పెద్దపల్లి రహదారిని ఆనుకుని ప్రైవేట్ కంపెనీ ఓబీని తొలగిస్తుండగా కింద బెంచ్ లలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో బొగ్గును తీస్తున్నారు. కాగా రహదారి వైపు బెంచ్ లు ఏటవాలుగా చేయడానికి సరిపోయేంత భూమి లేక నిట్టనిలువుగా తీస్తుండటంతో బెంచ్ లు ప్రమాదకరంగా మారింది. దీంతో ఒత్తిడికి గురైన 3 బెంచ్‌లు ఐదు రోజుల క్రితం కూలగా భారీ ప్రమాదం తప్పింది. నిన్న, మొన్న కూడా కొంత భాగం కూలినప్పటికి ఆ ప్రమాదకర బెంచ్‌ల కిందనే పనులు సాగిస్తున్నారు. ఇదే నిట్టనిలువునా లీకైన మోటార్ పైపులు జాయింట్ల కోసం తవ్వి ఇద్దరి ప్రాణాలు బలి కొనగా ఇంకా సేఫ్టీకి పెద్ద పీఠ వేస్తున్నారని యాజమాన్యం చెబుతూ కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ పనులు సాగిస్తున్నారు.